ఈనాడు
పశ్చిమగోదావరి

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు

తెర వెనుక కథ ఇది - 3లో

మృణ్మయమూర్తి.. ప్రకృతి స్ఫూర్తి..! మధ్యపేజీలో

నైపుణ్యానికి పట్టాభిషేకం - 16లో

ముందస్తు సాగు..



మందగమనం

మెట్ట పంటలపై వర్షాభావం

రైతులు ఖరీఫ్‌లో సకాలంలో నాట్లు వేసేందుకు జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది జూన్ 1వ తేదీనే పంటలకు సాగునీరు అందించాం. జులై 10 కల్లా వరినాట్లు పూర్తిచేయాలని ఆదేశించినా ఇంకా అనేక ప్రాంతాల్లో వరినాట్లు పూర్తికాలేదు. క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడంలో విఫలమైన ఏలూరు, పెదపాడు, నరసాపురం, మొగల్తూరు, వీరవాసరం, పాలకొల్లు, ఉండి మండలాల వ్యవసాయాధికారులపై నరసాపురం ఉపకలెక్టర్, ఏలూరు ఆర్డీవో సమగ్ర విచారణ నిర్వహించి నివేదికలు అందజేయాలి.

- కలెక్టర్ కాటంనేని భాస్కర్

ఈనాడు, ఏలూరు

ముందస్తు సాగు విషయంలో ప్రభుత్వం ఎంత శ్రద్ధగా ఉందో పై అంశాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. రైతుల్లో అంతగా స్పందన లేకపోవడం, వారికి త్వరగా సాగునీరు అందిస్తారని తెలియకపోవడం, ముందస్తు సాగు ఇదే మొదట సంవత్సరం కావడం... ఇలా వివిధ కారణాలతో 50 శాతం విస్తీర్ణంలో మాత్రమే నాట్లు పడ్డాయి. అనుకున్న స్థాయిలో వర్షాలు కురవకపోవడం వల్ల మిగిలిన పంటలు కూడా ఆలస్యంగా ప్రారంభమయ్యే (మిగతా 7లో)

మెట్టలో వరిసాగు ఇలా (హెక్టార్లలో)

ప్రాంతం	సాధారణ విస్తీర్ణం	సాగైన విస్తీర్ణం
మెట్టలో	56,934	47,674
కుక్కునూరు	1359	25
వేలేరుపాడు	1161	120
పోలవరం	2347	1300

మిగిలిన పంటల స్థితి ఇలా (హెక్టార్లలో)

పంట	సాధారణ విస్తీర్ణం	సాగైన విస్తీర్ణం
మొక్కజొన్న	2918	1531
చెరుకు	18288	7314
పత్తి	6893	3787
వేరుసెనగ	995	54

దేవుడా!

అవి అత్యంత ప్రాచీన ఆలయాలు. నిత్యధూపదీప నివేదనలకు, ఉత్సవాల నిర్వహణకు మహానీయులు భక్తిప్రపత్తులతో వాటికి అమూల్యమైన భూములు సమర్పించారు. ఎంతోకాలం వారి ఆశయాలకు అనుగుణంగా ఆలయాలు వైభవంగా విరాజిల్లాయి. తర్వాతి కాలంలో నిర్లక్ష్యం అడుగడుగునా వెంటాడింది. ఆలయ భూములకు ఆక్రమణల చెద పట్టింది. పరిరక్షించాల్సిన దేవాదాయ, రెవెన్యూ శాఖలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. వెరసి ఏలూరు మండలంలోని మల్కాపురం గ్రామంలోగల శ్రీసీతారామస్వామి ఆలయానికి చెందిన 2.34 ఎకరాలు, దెందులూరు మండలం సోమవరప్పాడు గ్రామంలోగల శ్రీజనార్దనస్వామి ఆలయానికి చెందిన 1.23 ఎకరాల సుక్షేత్రమైన భూములు పరాధీనమై పోయాయి. ప్రస్తుత మార్కెట్ ధరల్లో వీటి విలువ రూ. 2.13 కోట్లు ఉంటుందని అంచనా.



మల్కాపురంలోని సీతారామస్వామి దేవస్థానం

రూ. 2.13 కోట్ల విలువైన ఆలయ భూములు పరాధీనం

ఏలూరు న్యాయవిభాగం, న్యూస్‌టుడే:

ఏలూరు నగరానికి 3. కి. మీ దూరంలో మల్కాపురం గ్రామంలోని శ్రీసీతారామస్వామి ఆలయం దేవాదాయ శాఖ ఉపకమిషనర్ పరిధిలో ఉంది. అప్పటి ఏలూరు పురపాలక సంఘం ఛైర్మన్ దివంగత దామరాజు వెంకట్రావు ధర్మకర్తగా అనన్యసేవలు అందించారు. ఎందరో దాతలు దేవస్థానానికి భూములు సమర్పించారు. దేవస్థానానికి మల్కాపురం గ్రామంలో వివిధ సర్వే సంఖ్యలలో 30 ఎకరాల భూములున్నాయి. ఇవి దేవస్థానం అధీనంలోనే ఉన్నాయి. వీటిపై ఏటా రూ. 2.80 లక్షల ఆదాయం మాత్రమే వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ భూములే కాక దేవస్థానానికి మరో 2.34 ఎకరాల భూములుండాలి. అవి ఇప్పుడు పరాధీనమయ్యాయి. మల్కాపురంలో సర్వే సంఖ్య 163లో 0.34 ఎకరాలు, 278లో 1 ఎకరం, 280/1లో 1 ఎకరం వెరసి 2.34 ఎకరాల భూముల వివరాలు దేవస్థానం ఆస్తుల దస్త్రం సెక్షన్ 28లో స్పష్టంగా ఉన్నాయి. అప్పటి మద్రాసు ప్రభుత్వ పాలనా ముద్రికలతో దేవస్థానం (మిగతా 7లో)

క్షయ నివారణ కేంద్ర పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న డాక్టర్ ఎన్.ప్రసన్నకుమార్

తాలూకాఫీసురోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: క్షయ వ్యాధి నివారణలో భాగంగా వ్యాధిగ్రస్థులను గుర్తించడమే కాకుండా ఔషధాలను ఏవిధంగా సద్వినియోగం చేసుకుంటున్నారో ప్రత్యేక పరిశీలన ఉంటుందని క్షయ నివారణ జిల్లా అధికారి డాక్టర్ ఎన్.ప్రసన్నకుమార్ అన్నారు. గురువారం భీమవరం పట్టణంలోని క్షయ నివారణ కేంద్రాన్ని పరిశీలించారు. ఇటీవల బదిలీల్లో వచ్చి విధుల్లో చేరానని, జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోని క్షయ చికిత్స కేంద్రాలను, సిబ్బంది వివరాలు, అందుబాటులో ఉన్న పరికరాల వివరాలు తెలుసుకుంటున్నామన్నారు. ఆర్.విద్యానంద, ఎస్వీ రవిశేఖర్, కేసీడీ శ్రీనివాస్, హర్షతునీసా తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE DEBT RECOVERY TRIBUNAL AT DOOR NO: 31-31-21, Gr. & 1st FLOOR, SRI NARAYANA BHAVANAM. SAI BABA STREET, DABA GARDENS, VISAKHAPATNAM-530020.

OA No: 1082/2016

Between:
State Bank Of India, Kovvur Branch, W.G. Dist. - 534350.
Rep. by it's Chief Manager ...... Applicant Bank.
And
Smt. Karuturi Krishnaveni Durga Kumari, W/o late. Srinivasa Rao, ... Defendant

XXXXXXXX

Summons on the Defendant by way of Publication in Daily Local News Paper by way of Substitute Service

Smt. Karuturi Krishnaveni Durga Kumari, W/o. late. Srinivasa Rao, Pasivedala Village, Kovvur Mandal, W.G.Dist. - 534350.

----

1. Whereas the Applicant Bank has instituted an application under section 19 of The Recovery Of Debts Due To Banks And Financial Institutions Act 1993 (copy enclosed) against you for the recovery of a sum mentioned therein together with current And future interest And other reliefs. You are here by summoned to appear And file Written Statement before this tribunal at 10:30 Am or such time immediately thereafter according the convenience of the Tribunal on 7-9-2017 to answer the claim.
2. A copy of the Application enclosed herewith the copies of enclosures are also enclosed you are directed to collect the annexure on your appearance before the tribunal.
3. If you intended to file any documents you may file the same a list along with Written Statement.
4. You should file your Regd. Address And a memo of appearance when you enter appearance before the Tribunal either in person or or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in case of default of your appearance on the day mentioned here in before the proceedings will be heard and determined in your absence Given under my hand and seal of this Tribunal on this 08th Aug. of 2017.

Signature of the Officer
Authorized to issue Summons
Debt Recovery Tribunal
Visakhapatnam-530020.

గ్రామాల్లో నూరు శాతం ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తాం

- నెడ్‌క్యాప్ ఎండీ కమలాకరబాబు



గ్రామాల్లో ఎల్ఈడీ దీపాల ఏర్పాటుపై కలెక్టర్ భాస్కర్‌తో చర్చిస్తున్న నెడ్‌క్యాప్ ఎండీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని గ్రామాల్లో నూరుశాతం ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేస్తామని నెడ్‌క్యాప్ ఎండీ కమలాకరబాబు చెప్పారు. ఈమేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్ భాస్కర్‌తో గురువారం చర్చించారు. ఈ సందర్భంగా కమలాకరబాబు మాట్లాడుతూ రాబోయే రెండు నెలల్లో 3 లక్షల ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు రూ.50 కోట్ల వ్యయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. విద్యుత్తు దీపాల వల్ల వచ్చే బిల్లు మొత్తాన్ని ఎల్ఈడీ దీపాల ద్వారా తగ్గించవచ్చన్నారు. కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పట్టణాల్లో విద్యుత్తు దీపాలస్థానే ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో ఇప్పటివరకు కేవలం 5వేలు మాత్రమే ఏర్పాటు చేశారని, మిగతా వాటిని కూడా త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు. నెడ్‌క్యాప్ జిల్లా మేనేజరు డీవీ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

★ సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 16 నుంచి 31 వరకు ఎంపీడీవో/పురపాలక కార్యాలయాల్లో ముఖాముఖీలు నిర్వహిస్తామని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, బ్రాహ్మణ, కాపు సంస్థల ద్వారా రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న వారు తగు ధ్రువపత్రాలతో హాజరుకావాలని చెప్పారు. కమిటీ సభ్యులు హాజరుకాకపోయినా లబ్ధిదారులను ఎంపికచేసి నోటీసు బోర్డులో పొందుపరుస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం కమిటీలను నియమించామని, ముఖాముఖీల కార్యక్రమానికి కమిటీ సభ్యులు గైర్హాజరైనా, అనర్హులు హాజరైనా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని పేర్కొన్నారు.

★ జిల్లాలో విద్యాకార్యక్రమాల అమలుపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ రూ.10 కోట్ల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల్లో 652 వంటశాలల నిర్మాణాన్ని మూడు నెలల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రతి విషయంలోనూ కమీషన్ల వ్యవస్థ నడుస్తోందని ఈ విధానం రూపుమాపాలంటే ప్రతి అధికారి నిజాయతీగా వ్యవహరించాలన్నారు. ఒక్కో వంటశాల నిర్మాణం కోసం రూ.1.50 లక్షలను కేటాయిస్తున్నామని , సదరు నిధులతో పక్కాగా నిర్మించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యాశాఖాధికారులు తరచూ పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని చెప్పారు. సుమారు 12వేల మంది ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తుండగా కేవలం 7700 మంది మాత్రమే వేలిముద్ర హాజరు వేస్తున్నారని, నూరు శాతం మంది వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. తాడేపల్లిగూడెం, నల్లజర్ల మండలాల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆటస్థలాలు ఏర్పాటుచేయని కారణంగా సంబంధిత ఎంఈవోలకు తాఖీదులు జారీచేయాలని అధికారులను ఆదేశించారు. డీఈవో గంగాభవాని, ఎస్ఎస్ఏ పీవో బ్రహ్మానందరెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

★ జ్ఞానభూమి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర సమాచారం పొందుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం జ్ఞానభూమి అనే వెబ్‌సైట్‌ను రూపొందించిందని తెలిపారు. జిల్లాలోని కళాశాలల వివరాలు, వాటిలోని విద్యార్థుల వివరాలను సేకరించి జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో పొందుపరచాలని ఆదేశించారు. జిల్లాలో 524 గుర్తింపు పొందిన కళాశాలలకు సంబంధించిన విద్యార్థుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాల్సి ఉండగా 439 కళాశాలల విద్యార్థుల వివరాలను మాత్రమే పొందుపరిచారని, మిగిలిన కళాశాలల విద్యార్థుల వివరాలను ఎందుకు పొందుపరచలేదని ప్రశ్నించారు. 532 కళాశాలలకు డిజిటల్ కీలను ఏర్పాటు చేసుకున్నారని మిగిలిన కళాశాలలకు కూడా డిజిటల్ కీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో వారానికోసారి నిర్వహించే జ్ఞానభూమి కమిటీ సమావేశానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రతినిధి హాజరు కావడంలేదని తదుపరి సమావేశానికి హాజరయ్యేలా చూడాలని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రంగలక్ష్మీదేవిని ఆదేశించారు.

జూనియర్ ఇంటర్ క్రీడా పోటీలకు ఎంపికలు

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో 2017-18 సంవత్సరానికి సంబంధించి జూనియర్ ఇంటర్ గేమ్స్, స్పోర్ట్స్ సెలక్షన్, పోటీల షెడ్యూల్ విడుదల చేసినట్లు అండర్-19 స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి ఐజాక్, ఒలింపిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటికి హాజరయ్యే క్రీడాకారులు పదో తరగతి ధ్రువపత్రం, ప్రస్తుతం చదువుతున్న కళాశాల ధ్రువపత్రం , ఆధార్ కార్డు అసలు (ఒరిజినల్) తీసుకురావాలని ఐజాక్ సూచించారు. ఆయా కళాశాలల్లో ఉదయం 8:30 గంటలకు ఎంపికలకు హాజరు కావాలని కోరారు.

తేదీ- క్రీడాంశం - వేదిక వివరాలు

18-08-17 : ఫుట్‌బాల్, సపక్‌తక్రా (బాలురు, బాలికలు), క్రికెట్ (బాలికలు), టేబుల్ టెన్నిస్ (బాలురు) : ఆనంద్ జూనియర్ కళాశాల, దేవరపల్లి

19-08-17 : కబడ్డీ, హ్యాండ్‌బాల్, సాఫ్ట్‌బాల్, త్రోబాల్, చదరంగం (బాలురకు మాత్రమే) : ఏపీ సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల, ఆరుగొలను.

28-08-17 : వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, జూడో, బాడీ బిల్డింగ్ (బాలురు, బాలికలకు) : ఇండోర్ స్టేడియం, ఏలూరు

28-08-17: హాకీ (బాలురు, బాలికలకు) : ఏఎస్ఆర్ స్టేడియం, ఏలూరు

28-08-17 28-08-17 బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, టెన్నికాయిట్ (బాలురకు మాత్రమే) : సీఆర్‌రెడ్డీ కళాశాల, ఏలూరు

31-08-17 : కబడ్డీ, హ్యాండ్‌బాల్, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, త్రోబాల్, ఖోఖో (బాలికలకు మాత్రమే) : ఏపీ సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల, పోలసానిపల్లి

01-09-17 : ఖోఖో (బాలురు), ఆర్చరీ, షూటింగ్, సైక్లింగ్ (బాలురు, బాలికలకు) : డీఎన్ఆర్ కళాశాల, భీమవరం

05-09-17 : బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, చదరంగం(బాలికలకు మాత్రమే) : ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల తణుకు

07-09-17 : అథ్లెటిక్స్ (బాలురు, బాలికలకు) : భారతీయ విద్యా భవన్స్, పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం

08-09-17 బాల్ బాడ్మింటన్, క్రికెట్ (బాలురకు మాత్రమే) : మహాత్మా గాంధీ జూనియర్ ప్రభుత్వ కళాశాల, నారాయణపురం.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలి

- డీఈవో గంగాభవాని

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యారంగ పరంగా నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ఎస్ గంగాభవాని ఆదేశించారు. మండల, ఉపవిద్యాశాఖాధికారుల సమావేశం స్థానిక ఎస్ఎస్ఏ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాభవాని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి తగు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రీయ మాధ్యమిక అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) ద్వారా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు కేటాయించిన నిధులతో అభివృద్ధి పనులను పూర్తిచేయాలన్నారు. ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా బదిలీలు పొందిన ఉపాధ్యాయులు వారు కోరుకున్న పాఠశాలల్లో చేరిన వివరాలను మండల, ఉపవిద్యాశాఖాధికారుల నుంచి సేకరించారు. అవసరమైన పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటుచేసే అంశంపై చర్చించారు.



ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

సెప్టెంబరు 9న జాతీయ లోక్‌అదాలత్

ఏలూరు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: లోక్‌అదాలత్‌ల వల్ల కక్షిదారులకు సత్వరన్యాయం లభిస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.సునీత పేర్కొన్నారు. న్యాయసేవాసదన్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబరు 9న జాతీయ మెగా లోక్‌అదాలత్ జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల పరిధిలో నిర్వహిస్తామన్నారు. అత్యధిక సంఖ్యలో కేసులు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. పోలీసు, సంబంధిత శాఖలు సహకరించాలని కోరారు. పరిష్కరించతగిన క్రిమినల్, సివిల్, పిఎల్‌సి, ఎంవి చట్టం కేసులుపరిష్కరిస్తామన్నారు. కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి జి.గోపి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు అనుసరించి లోక్ అదాలత్‌లు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. అధికార యంత్రాంగం శ్రద్ధ వహించి అపరిష్కృతంగా ఉన్న కేసులకు సత్వరం పరిష్కారం లభించేందుకు కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల న్యాయస్థానం జిల్లా న్యాయమూర్తి కె. సునీత, జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.శైలజ, అదనపు ఎస్పీ వి. రత్న, ఎక్సైజ్ శాఖ ఉపకమిషనర్ భాస్కరరావు, నగరపాలక సంస్థ కమిషనర్ వై.సాయి శ్రీకాంత్, జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

కాపు ఉద్యమంలో మహిళలు కీలకపాత్ర వహించాలి

బ్యాంకుకాలనీ (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: కాపులను బీసీల్లో చేర్చే వరకు ఉద్యమం కొనసాగించాలని, ఇందులో మహిళలు కీలకపాత్ర వహించాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పిలుపును ఇచ్చినట్లు జిల్లా కాపునాడు అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు, జిల్లా యువసేన అధ్యక్షుడు ఉండపల్లి రమేష్‌నాయుడు సూచించారు. కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం అధ్యక్షతన గురువారం జరిగిన ఐకాస నాయకులు సమావేశంలో ఆయన పలు కార్యాచరణ తీర్మానాలు చేశారని చెప్పారు. ప్రతి రోజు రెండు కార్యక్రమాలు నిర్వహించాలని కోరినట్లు చెప్పారు. గ్రామ, పట్టణ, నియోజకవర్గ స్థాయిలో కొవ్వొత్తుల ప్రదర్శన, కంచాలు కొట్టడం వంటి కార్యక్రమాలతో కాపులను బీసీల్లో చేర్చే వరకు ఉద్యమం చేయాలని ఐకాస తీర్మానం చేసినట్లు వివరించారు. కిర్లంపూడిలో జరిగిన సమావేశానికి పట్టణం నుంచి రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు ఆరేటి ప్రకాష్ పాల్గొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ నిరంతర కృషి సాగిస్తుందని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జి చెప్పారు. యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక సంఘ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ముందుగా యూటీఎఫ్ పతాకాన్ని సాబ్జి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ పోరాటాలు సాగించిందన్నారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. 1974 ఆగస్టు 10న యూటీఎఫ్ ఆవిర్భవించిందని చెప్పారు. 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూటీఎఫ్ సభ్యులు లక్షకుపైగా ఉన్నారని, శాసనమండలిలో నలుగురు ఎమ్మెల్సీలు ఉన్నారని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసమే కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛనర్ల సమస్యల పరిష్కారానికి కూడా ఐకాస ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు బి.సుభాషిణి, జిల్లా కార్యదర్శులు వీబీవీఎస్ సుబ్రహ్మణ్యం, ఆర్.రవికుమార్, ఈడే శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ

భీమవరం పట్టణంలోని ఉండి రోడ్డులో ఒక థియేటర్ వారు ప్రధాన రహదారిపైనే వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఒక్కో వాహనం నుంచి రూ.20 వసూలు చేస్తున్నారు. విచిత్రమేమిటంటే వాహనాలు నిలుపుదల చేయరాదని పోలీసు హెచ్చరిక బోర్డులు ఆ పక్కనే దర్శనమివ్వడం విశేషం. థియేటర్లలో వాహనదారుడి ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నాయి. అయినా వాహనాలకు ఎటువంటి రక్షణ చర్యలు ఉండవు.



91
మొత్తం థియేటర్లు

33,311
సీట్ల సంఖ్య

14 వేల మంది నిత్యం సినిమా చూసే వారు సుమారు

18 అగ్నిమాపక అనుమతులు పూర్తిస్థాయిలో లేనివి



జంగారెడ్డిగూడెం డివిజన్‌లో 9 థియేటర్లు ఉన్నాయి. కానీ ఒక థియేటర్‌కు మాత్రమే ముందు నుంచి అన్ని అనుమతులు ఉన్నాయి. గత ఏడాది మరో హాలుకు, జులై నెలలో మరో దానికి ఇచ్చాం. ఇంకా రెండింటికి ఇవ్వాల్సి ఉంది. కన్నాపురం, కామవరపుకోట, పోలవరంలో థియేటర్లకు మా నుంచి అనుమతులు లేవు. వారికి నోటీసులు జారీ చేశాం.

- శ్రీనివాసరావు అగ్నిమాపక అధికారి జంగారెడ్డిగూడెం

అనుమతులు లేకుండానే సినిమా ఆడించేస్తున్నారు!!

అగ్నిమాపక పరికరాలు, భద్రతా చర్యలు కొన్నింటికే

ప్రేక్షకులు ఉన్నప్పుడు చీరాల లాంటి ఘటన జరిగితే..

'తెర' వెనుక కథ ఇదీ

భీమవరం పట్టణం, జంగారెడ్డిగూడెం అర్బన్, న్యూస్‌టుడే

అలసిన మనసులు ఆహ్లాదాన్ని కోరుకుంటుంటాయి. ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉన్నది సినిమా. ఎంతో హుషారుగా థియేటరులోకి అడుగు పెడితే అవస్థల సినిమా చూపిస్తున్నారు. కనీస వసతులు గాలికొదిలేసి హంగులతో దోచేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగితే అంతా బుగ్గి కావాల్సిందే. సినిమా చూసే హడావుడిలో టిక్కెట్ తీసుకోవడం తప్ప వసతులు,భద్రతా చర్యలు గురించి పెద్దగా ఆలోచించారు. ఆఖరుకు సినిమా అయిపోయిన తర్వాత బయటకు వచ్చే ద్వారం కూడా ఒక్కటే. ఏదైనా ప్రమాదం జరిగితే ఒకరి మీద ఒకరు పడి నలిగిపోవాల్సిందే.

ప్రమాదం జరిగినప్పుడే హడావుడి

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే నిబంధనలు గుర్తుకు తెచ్చుకుంటూ మిగిలిన సమయంలో పట్టించుకునే నాథుడు లేకపోవడంతో సినిమా థియేటర్ల యజమానులు ప్రాణాలతో ఆడుకుంటున్నారు.

జిల్లాలో పరిశీలిస్తే..

జిల్లాలోని 76 థియేటర్లను గతంలో అధికారులు పరిశీలించగా 16 చోట్ల మాత్రమే పూర్తి అనుమతులు ఉన్నాయని గుర్తించారు. కొందరు రెన్యువల్ చేయడం లేదు. అగ్నిమాపక నిబంధనలు అమలు చేస్తున్నట్లు చూపినా పరికరాలు పనిచేయడం లేదు. అత్తిలి, ఆచంట, ఆకివీడు, ఉండి, నౌడూరు, వీరవాసరం తదితర గ్రామీణ ప్రాంతాల్లో కూడా థియేటర్లు నిర్మించారు. ఎక్కడా పూర్తిస్థాయిలో వసతులు లేవు. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు పోవాల్సిందే. థియేటర్లలో అగ్నిమాపక ఓజ్‌రీల్స్, పైపులను ఏర్పాటుకు రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షలు వ్యయం అవుతుంది. కోట్లు ఖర్చు చేసి థియేటర్లు నిర్మించే యజమానులు అగ్నిమాపక పరికరాలు మాత్రం ఏర్పాటు చేయలేదు. విద్యుత్తు తీగలు కూడా వేలాడుతూ ఉంటాయి. అలాగే.. అగ్నిమాపక పరికరాలు శిథిలావస్థకు చేరి కనిపిస్తాయి.

ఇలా దోచేస్తున్నారు

అగ్నిమాపక అనుమతులు పాటించకపోగా కొన్ని థియేటర్లు హంగులను చూపి ధరవరలతో ప్రేక్షకుల జేబులను ఖాళీ చేసేస్తున్నాయి. స్వీట్, హాట్ కార్న్ గింజలు లెక్కిస్తే 40 గింజలు ఉండవు. ధర మాత్రం రూ.70, లీటర్ మంచినీరు డబ్బా రూ.15 ఉంటే రూ.20-రూ.30 వరకూ తీసుకుంటారు. డ్రింకు ధర రూ.25 నుంచి రూ.50. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఏదో సరదాపడి సెలవు రోజున సినిమాకెళ్తే ఆ యజమానికి అవుతున్న ఖర్చు తక్కువంటే రూ.1200 అవుతుందని బి.సూర్యనారాయణ అనే వ్యక్తి పేర్కొన్నారు. టిక్కెట్లు ధరలు కూడా అధికమే. రిలీజ్ సమయంలో వాటి ధర మరింత ఎక్కువ.

నిబంధనలు ఇవీ

- ☛ సినిమా థియేటర్ల నిర్మాణ సమయంలోనే అగ్నిమాపక అనుమతులు తీసుకోవాలి.
- ☛ ఓజ్ రీల్స్, ఎలక్ట్రిక్ మోటార్లు, నాలుగు గంటల పాటు వెలిగే ఛార్జింగ్ దీపం. ఆటోమేటిక్ సిస్టమ్ హారన్లు, పొగను గుర్తించే పరికరాలు అందుబాటులో ఉండాలి.
- ☛ 4.5 మీటర్ల ప్రవేశ ద్వారం, థియేటర్‌కు చుట్టుపక్కల 6 నుంచి 12 మీటర్ల ఖాళీ ప్రదేశం, టిక్కెట్లు ఇచ్చే ప్రదేశం 2 మీటర్లు వెడల్పుగా థియేటర్ లోపల కుర్చీల వరస మధ్య మీటరు దూరం ఉండాలి.
- ☛ 500 చదరపు మీటర్లు ఎత్తు దాటితే భవనానికి రెండు వైపులా మెట్లు ఏర్పాటు చేయాలి.



నరసాపురంలో ఉపకలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ పరిశీలన

జిల్లాలో థియేటర్ల యజమానులు అధికారులకు సినిమా చూపిస్తున్నారు. ఇటీవల నరసాపురంలోని కొన్ని థియేటర్లను ఉపకలెక్టరు సుమిత్‌కుమార్ గాంధీ ఆకస్మిక తనిఖీ చేశారు. అగ్నిమాపక చర్యలు కానీ అనుమతులు కానీ లేవని ఆయన పరిశీలనలో తేలింది. జిల్లాలో చాలా థియేటర్ల పరిస్థితి ఇంతే.

ఇవీ తప్పనిసరి

- ★ అగ్నిమాపక నిరోధక పరికరాలు ఆరు
- ★ తెరముందు ఇసుక బకెట్లు
- ★ నీటి పైపులైను
- ★ నీటితో నిండిన డ్రమ్ములు
- ★ ట్యాంకు నుంచి కనెక్షను ఉన్న పైపులైను

ఇవన్నీ ఉండి ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా రెన్యువల్ చేయించుకోవాలి.

ప్రకాశం జిల్లా చీరాల పట్టణంలో సురేష్‌మహల్ అగ్నికి ఆహుతి అయ్యింది. శుక్రవారం కథానాయకుడు దగ్గుబాటి రానాతో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్న సమయంలో థియేటర్ ఏసీ కంపార్ట్‌మెంట్‌ల నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగి బుగ్గి అయింది. హాలు ప్రారంభం కాకుండా బూడిదైయింది.

నిబంధనలు తప్పనిసరి

ప్రస్తుతం జిల్లాలోని సినిమా థియేటర్లలో 85 శాతం వరకు అగ్నిమాపక నిబంధనలు అమలు చేస్తున్నారు. మిగిలినవి పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. థియేటర్ భవన ఎత్తు, మల్టీప్లెక్స్, టూరింగ్ హాలు తదితర విభాగాలుగా ఉంటాయి. వాటి నిబంధనలను అనుసరించి అగ్నిమాపక చర్యలు అమలు చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- ఎ.వి.శంకర్రావు, జిల్లా అగ్నిమాపకాధికారి

'బి' ఫామ్ లైసెన్సు తప్పనిసరి

థియేటర్ ప్రారంభానికి 'బి' ఫామ్ లైసెన్సు తప్పనిసరి. ఈ లైసెన్సు లేకుండా రెవెన్యూ అధికారులు చిత్ర ప్రదర్శనకు అనుమతి ఇవ్వరు. కాని కొన్ని ప్రాంతాల్లో ఈ లైసెన్సు లేకుండా చిత్ర ప్రదర్శనలు చేస్తున్నారు. బి ఫామ్ లైసెన్సు అంటే ఆరు ప్రభుత్వ శాఖలు అనుమతి పొందాలి అవి: 1. అగ్నిమాపక, 2. విద్యుత్తుశాఖ, 3. రహదారులు, భవనాలు శాఖ, 4. పురపాలక, పంచాయతీ, 5. పోలీస్, 6. పొల్యూషన్, శానిటరీ శాఖ అనుమతులు ఉండాలి. అలాగే ప్రతి మూడేళ్లకు అనుమతులు రెన్యువల్ చేయించుకోవాలి. జిల్లాలో ఆ దిశగా ఎక్కడా జరగడం లేదు.

నాసిరకం ఏసీలతో ప్రమాదాలు

జిల్లాలో ఏసీ అనుమతులు తీసుకున్న థియేటర్లు కొన్ని మాత్రమే ఉన్నాయి. నాన్ ఏసీ నుంచి ఏసీగా మారడానికి రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంది. నాసిరకం ఏసీలుగా కాకుండా స్టాండర్డ్ కంపెనీవి బిగించాలి కానీ నాసిరకం ఏర్పాటు చేస్తున్నారు. ఏసీ కంప్రెషర్‌లో వేడి ఎక్కువై విద్యుదాఘాతాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయని అగ్నిమాపక అధికారులు తెలుపుతున్నారు.



ఇలాంటి అగ్నిమాపక పరికరాలు ఉండాలి

దెందులూరు

పాఠశాలల బంద్ ప్రశాంతం

చాటపర్రు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాల ఐకాస ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పాఠశాలల బంద్ ప్రశాంతగా ముగిసింది. విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలకు చేరుకుని నినాదాలు చేస్తూ పాఠశాలలను మూయించి వేశారు. చాటపర్రు, మాదేపల్లి, జాలిపూడి, తదితర పాఠశాలలు ఉదయం నుంచి మూసివేయగా, శివారున ఉన్న ప్రత్తికోళ్లలంక, గుడివాకలంక, తదితర పాఠశాలలను మధ్యాహ్నం నుంచి మూసివేశారు.



పెదపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి రమేష్

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

పెదపాడు, వసంతవాడ, గోగుంట (పెదపాడు), న్యూస్‌టుడే: రైతులు సాగులో రసాయనిక ఎరువులు తగ్గించాలని మండల వ్యవసాయాధికారి జి.రమేష్ సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పెదపాడు, వసంతవాడ, గోగుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పురుగుమందుల వాడకం తగ్గించాలని, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సాగులో రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. క్యార్యక్రమంలో ఎంపీఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పెదపాడు, న్యూస్‌టుడే:

అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పావులూరు రామారావు భార్య లక్ష్మీఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పెదపాడు ఎంపీపీ మోరు శ్రావణి, పెదపాడు జడ్పీటీసీ మాజీ సభ్యురాలు గారపాటి రామసీత తదితరులు గురువారం రామారావును పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు.

కొత్తూరు (పెదపాడు): గ్రామంలో పలు అంతర్గత రహదారుల్లో మురుగునీరు ప్రవహిస్తోందని గ్రామస్థులు తెలిపారు. డ్రెయినేజీలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యకు స్పందించిన సర్పంచి ముదుగురు సూర్యనారాయణ మాట్లాడుతూ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అప్పనవీడు: ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

తాళ్లమూడి, అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: అప్పనవీడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ టీకాలను గురువారం వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రంగమోహన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వ్యాధుల నుంచి ఈ టీకా ద్వారా కాపాడుకోవచ్చన్నారు. పాఠశాలలోని 371 మంది విద్యార్థులకు ఈ టీకాలను వేసినట్లు ఎంపీహెచ్ఓ కృష్ణారావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ కె.కిషోర్, ఏఎన్ఎంలు బేబిసరోజిని, కృష్ణవేణి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్షల వ్యయం.. నెరవేరని లక్ష్యం

నీరు లేక వెలవెలబోతున్న చేపల చెరువులు



మాదేపల్లిరోడ్డులో తవ్వి వదిలేసిన చేపల చెరువులు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: లక్షలాది రూపాయల వ్యయంతో తవ్విన చేపల చెరువులు నీరులేక వెల వెల బోతున్నాయి. నీరందకపోవటంతో లీజుకు తీసుకున్న రైతుల్లో ఆందోళన నెలకొంటోంది. వరుసగా మూడేళ్లు సాగునీరు సక్రమంగా అందక, పంటలు సరిగా పండక రైతులు ఏటా నష్టపోతున్నారు. ఈ క్రమంలో చేపల చెరువుల లీజుద్వారా ఆదాయం అధికంగా వస్తుండటంతో వరిసాగు విడిచి చేపల చెరువులపై దృష్టిసారించారు. దీంతో గ్రామాల్లో మాగాణి భూములు చేపల చెరువులుగా మారిపోతున్నాయి. దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు, ఏలూరు, దెందులూరు మండలాల్లో సుమారు 30వేలకు పైగా చేపల చెరువులు ఉన్నాయి. ప్రధానంగా కృష్ణా కాలువ శివారున ఉన్న ఏలూరు, పెదపాడు మండలాల్లో నీటి ఎద్దడి నెలకొని ఉంది. వ్యవసాయానికే నీరు అందని పరిస్థితి. ఈ నేపథ్యంలో చేపల చెరువుల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏలూరు మండలంలోని చాటపర్రు, తిమ్మారావుగూడెం, కోటేశ్వరదుర్గాపురం, జాలిపూడి, కాట్లంపూడి, మాదేపల్లి, లింగారావుగూడెం, గురుకులపేట, శ్రీపర్రు ప్రాంతాల్లో ఈ ఏడాది సుమారు 600 ఎకరాలకు పైగా చేపల చెరువులు తవ్వారు. తిమ్మారావుగూడెంలో వరిసాగు లేకుండా పోయింది. ప్రస్తుతం నీటి ఎద్దడి నెలకొనటంతో చెరువుల్లో నీరు లేక వెలవెల బోతున్నాయి. వరిసాగుకే నీరందక పొలాలు బీడులు వారిపోతున్నాయి. మంచినీటి చెరువుల్లో కూడా నీరు అడుగంటుతోంది. ఈ నేపథ్యంలో చేపల చెరువుల్లో నీరు నింపితే రైతులు, ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందని లీజుదారులు మిన్నకుండిపోతున్నారు. ఎకరాకు చేపల చెరువు లీజు సుమారు రూ.50 నుంచి రూ.80 వేలు వరకు ఉంటోంది. కొత్తగా తవ్విన చేపల చెరువులకు సంబంధించి రూ.30 వేలు వరకు లీజు ఉంది. రూ.కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన చేపల మాఫియా ఇప్పటికే కాలువల నుంచి కొల్లేరుకు నీటిని విడుదల చేయించుకున్న సంగతి విదితమే. కొల్లేరు పరివాహక ప్రాంతాల్లోని చెరువులను ప్రస్తుతం ఈ నీటితో నింపుతున్నారు. చెరువులను నింపితేగానీ చేపల పెంపకం చేపట్టే వీలులేదు. ఈనేపథ్యంలో చెరువులు తవ్విన వారంతా తలలు పట్టుకుంటున్నారు.

చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



బాలల పంచాయతీలో పాల్గొన్న రాజేష్, విద్యార్థులు

మాదేపల్లి (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: బాలల హక్కుల పరిరక్షణకు బాలలు చట్టాలు పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, బాలల రక్షణ విభాగం ప్రతినిధి ఆర్. రాజేష్ అన్నారు. సమగ్ర బాలల రక్షణ పథకంలో భాగంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదేపల్లిలో బాలల పంచాయతీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, తదితర అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ కృషితోనే బాధితులకు న్యాయం

ఏలూరు అగ్నిమాపక కేంద్ర ప్రాంతం, న్యూస్‌టుడే: గరగపర్రు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ఎస్సీ, ఎస్టీ కమిషన్ కృషి చేసిందని మాల మహానాడు నగర అధ్యక్షుడు అబ్బూరి అనిల్‌బాబు అన్నారు. స్థానిక జడ్పీ అతిథిగృహంలో మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. సమావేశంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి వందన జీవనశ్యామ్, నాయకులు సానాసి రమణ, పెనుమాల ప్రవీన్, టి.రాకేష్, సంబాని మహేష్ పాల్గొన్నారు.

పారదర్శకంగా గృహనిర్మాణం పథకం అమలు



గృహనిర్మాణంపై గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

తోటగూడెం, పెదపాడు, రాజుపేట, నాయుడు గూడెం (పెదపాడు), న్యూస్‌టుడే: గృహనిర్మాణ పథకం పారదర్శకంగా అమలు చేసేందుకే పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు గృహనిర్మాణశాఖ ఈఈ జె.వి.ఎస్.కె.ప్రసాద్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో గురువారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆరు నెలల క్రితం ప్రజాసాధికారిత సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అర్హులతో పాటు ఇళ్ల స్థలాలు లేనివారిని గుర్తించామన్నారు. అర్హులను తేల్చేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు పెదపాడులో కేటగిరి 3 లో నిర్మించనున్న ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన లేఅవుట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ సోమేశ్వరరావు, మండల ఏఈ జి.రామకృష్ణ, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ల్యాప్‌ట్యాప్ దొంగతనంపై కేసు నమోదు

కలపర్రు (పెదపాడు), న్యూస్‌టుడే: ప్రయాణికుని ల్యాప్‌ట్యాప్ దొంగతనంపై కేసు నమోదు చేసినట్లు పెదపాడు ఏఎస్సై ఎన్.వి.సత్యనారాయణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రిలోని నామవరంనకు చెందిన బైరెడ్డి సాయిశివకుమార్ ఈ నెల 9న రాజమండ్రి నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసి బస్సులో వెళ్తున్నారు. ల్యాప్‌ట్యాప్‌ను బస్సులోని స్టాండ్‌లో పెట్టారు. కలపర్రు వద్దకు వచ్చేసరికి చూడగా ల్యాప్‌ట్యాప్ కన్పించలేదు. దీంతో పెదపాడు పోలీసులకు ఫిర్యాదు చేయగా గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెల్లడించారు.

సామాజిక తనిఖీ గ్రామసభ

చాటపర్రు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: చాటపర్రు గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ ఉపాధిహామీ పథకం పనుల సామాజిక తనిఖీ గ్రామసభ గురువారం నిర్వహించారు. గత ఏడాది మే 1 నుంచి ఈ ఏడాది మే నెలాఖరు వరకు చేపట్టిన రూ. 89లక్షలతో చేపట్టిన 87 పనులతో పాటు పింఛన్లు, ఉపకారవేతనాల పంపిణీ, చంద్రన్న బీమా పరిహారం తదితర సంక్షేమ పథకాలపై సామాజిక తనిఖీ సభ్యులు తనిఖీలు చేశారు. తనిఖీ నివేదికను గ్రామసభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో సర్పంచి దొడ్డిగర్ల భాగ్యశ్రీ, కార్యదర్శి అనిల్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మీరూ పంపొచ్చు

మీరు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై స్పందించండి. వాటిని యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరిస్తూ.. వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

మీకు వాట్సాప్ ఉందా.. స్పందించండి

దిగువ నంబర్లకు పంపొచ్చు..

దెందులూరు 96767 74888

పెదపాడు 80085 74483

ఆన్‌లైన్ మోసంపై కేసు నమోదు

పెదవేగి, న్యూస్‌టుడే: బ్యాంకు ఖాతాలోని నగదును గుర్తుతెలియని వ్యక్తులు ఆన్‌లైన్‌లో మోసం ద్వారా దొంగిలించారని బాధితుడు అన్నవరపు శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ రామకోటేశ్వరరావు కేసు నమోదు చేసినట్లు పెదవేగి పోలీసులు గురువారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం..విజయరాయి గ్రామానికి చెందిన అన్నవరపు శ్రీనివాసరావుకు స్థానిక భారతీయ స్టేట్ బ్యాంకులో రెండు ఖాతాలున్నాయి. వీటి నుంచి 2017 జులై 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పలుసార్లు నగదు తీసినట్లు చరవాణికి సంక్షిప్త సందేశాలు వచ్చాయి. దీనిపై బ్యాంకు అధికారులను సంప్రదించగా రూ.77,699 నగదు ఆన్‌లైన్‌లో తీసినట్లు తెలిపారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సివిల్ ఇంజినీరింగ్‌లో డాక్టరేట్‌కు ఎంపిక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఖనిజం నుంచి లోహాన్ని వేరు చేయగా మిగిలే మిశ్రమంతో సిమెంట్ తయారు చేసి గృహాలు నిర్మిస్తే వేడిని బాగా తట్టుకుంటాయనే అంశంపై చేసిన పరిశోధనలకు జిల్లా రోడ్లు భవనాలశాఖలో నాణ్యతా నియంత్రణ విభాగం ఉప కార్యనిర్వాహక ఇంజినీరు, ఏలూరు ఉపపర్యవేక్షక ఇంజినీరు వేములపల్లి శ్రీనివాసరావుకు ఆంధ్రావర్సిటీ డాక్టరేట్(పీహెచ్‌డీ) ప్రకటించింది. డిసెంబరులో జరిగే స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ పట్టాను వర్సిటీ అధికారులు అందజేయనున్నారు. సివిల్ ఇంజినీరింగ్‌లో బిహేవియర్ ఆఫ్ స్టాండర్డ్, హైస్ట్రెంగ్త్ స్లాగ్ సిమెంట్ కాంక్రీట్ సబ్జెక్టెడ్ టు హైటెంపరేచర్ థీసిస్‌కు డాక్టరేట్ దక్కినట్లు డీఎస్ఈ శ్రీనివాసరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	**నేనే రాజు నేనే మంత్రి**
విజయలక్ష్మివిమ్యాక్స్2	**గ్రీన్‌కార్డు**
అంబిక లిటిల్	**టాయిలెట్**
అంబిక డీలక్స్	**దర్శకుడు**
అంబికామినీ	**జయజానకి నాయక**
సత్యనారాయణ మినీ	**గౌతమ్‌నంద**
సత్యనారాయణ	**లై**
సాయిబాలాజీ	**లై**
బాలాజీ	**జయజనకి నాయక**
క్రాంతి	**వాసుకి**

దెందులూరు

ఉచితంగా ఆయిల్‌పామ్ మొక్కలు

నాగులదేవుపాడు(దెందులూరు)న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ తోటల్లో చనిపోయిన మొక్కలు స్థానంలో కొత్తగా వేయడానికి రైతులకు ఉచితంగా మొక్కలు అందించనున్నట్లు రుచిసోయా ఇండియా జనరల్ మేనేజరు ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. రెండు, మూడు సంవత్సరాలు వయసు గల తోటల్లో పలు చోట్ల మొక్కలు చనిపోతున్నట్లు గుర్తించామన్నారు. దీని వల్ల ఎకరానికి ఏడాదికి అరటన్ను గెలల దిగుబడి తగ్గుతుందన్నారు. ఫలితంగా రైతులు నష్టపోతారని తెలిపారు. దీని నివారణకు రుచిసోయా ఇండియా వారు దెందులూరు, పెదపాడు, ఏలూరు మండలాల్లోని రైతులకు ఆయిల్‌పామ్ పడి మొక్కలు ఉచితంగా అందిస్తామన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో వేణుగోపాల్, హాజరైన కార్యదర్శులు

సర్వేలను త్వరిత గతిన పూర్తి చేయాలి

దెందులూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వాభిమాన్, వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వేలను త్వరిత గతిన పూర్తిచేయాలని ఎంపీడీవో వేణుగోపాల్ సూచించారు. దెందులూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ పప్పుల సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి సోపానంలో రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ముఖాముఖిలకు సంబంధించి సమాచారం అందించాలన్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి సంబంధించి గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి విస్తరణాధికారి జి.గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ థెరిసాలో కార్యశాల

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ థెరిసా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు కార్యశాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హస్తకళా రూపాల తయారీ గురించి శిక్షణ ఇచ్చారు. చీరలపై ఎంబ్రాయిడరీ చేసే విధానం, అద్దాలపై చిత్రాలను వేసే విధానం తదితర అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. 'పిడిలైట్ ఇండస్ట్రీ' ప్రతినిధి అరుణకుమారి విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

నిన్నటి వరకు వ్యధ.. నేడు వృథా

కొల్లేరుకు పోతున్న సాగునీరు

దెందులూరు, న్యూస్‌టుడే: పోలవరం కుడికాలువ నుంచి గుండేరు ద్వారా సీతంపేట కాలువకు వస్తున్న నీరు వృథాగా దిగువకు పోతోంది. కుడికాలువ నీటిని గుండేరు ద్వారా దెందులూరు వరకు తీసుకు వచ్చి సీతంపేట కాలువలోకి మళ్లించారు. అక్కడి నుంచి నీటిని దిగువకు గండివారిగూడెంలోని ముప్పవరం చెరువు వరకు ఎగువకు ఏలూరులోని తమ్మిలేరుకు తరలిస్తున్నారు. బుధవారం దెందులూరు సైపన్ వద్ద వేసిన అడ్డుకట్టపై నుంచి దిగువకు వస్తుంది. దెందులూరు-అలుగులగూడెం మధ్య ఉన్న సైపన్‌పై నుంచి దిగువకు పోతుంది. ఇలా పోతున్న నీరు జాతీయ రహదారి వద్ద పదో నెంబరు యూటీ వద్ద కొవ్వలి డ్రెయిన్‌లో కలిసి కొల్లేరులోకి పోతుంది. ఎంతో విలువైన నీరు ఇలా వృథాగా పోతోంది.



దెందులూరు వద్ద కట్టపై నుంచి ప్రవహిస్తున్న నీరు



సైపన్‌పై నుంచి ప్రవహిస్తున్న నీరు

ఇరుగు... పొరుగు

కరాటేలో ప్రతిభ

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రంలోని గంగావతిలో నిర్వహించిన ఇండో, శ్రీలంక కరాటే పోటీల్లో స్థానిక సూర్య పాఠశాల విద్యార్థిని వి.నవదీపిక ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల ఇన్‌ఛార్జి ఐ.బాబూరావు ప్రకటనలో తెలిపారు. కుమితి విభాగంలో ప్రథమ స్థానం, కటా విభాగంలో ద్వితీయ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నవదీపికను పాఠశాల సంచాలకుడు చంద్రశేఖరరావు అభినందించారన్నారు.



నవదీపికను అభినందిస్తున్న పాఠశాల సంచాలకుడు చంద్రశేఖరరావు

31 నుంచి ఉచిత శిక్షణ తరగతులు

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: ఏలూరులోని ఆంధ్రా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో స్త్రీ, పురుషులకు ఉపాధి రంగానికి అవసరమైన ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని సంస్థ డైరెక్టర్ కె.షణ్ముఖరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఏసీ మెకానిజం, కారు డ్రైవింగ్ కోర్సుల్లో స్త్రీ, పురుషులకు శిక్షణ ఇస్తామన్నారు. అభ్యర్థులు పదో తరగతి చదివి ఉండాలన్నారు. మగ్గం వర్కు, టైలరింగ్‌లో మహిళలకు మాత్రమే శిక్షణ ఇస్తామన్నారు. కనీసం అయిదో తరగతి విద్యార్హత కలిగి వుండాలన్నారు. ఈనెల 31 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని.. భోజన వసతి సౌకర్యాలు ఉచితంగా అందిస్తామన్నారు. గ్రామీణ యువతీ యువకులకు ప్రాధాన్యత ఉంటుందని.. ఆసక్తిగలిగిన అభ్యర్థులు స్థానిక అశోక్‌నగర్‌లోని సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు 99485 65256, 98660 94383, 94909 98882, 08812- 253975 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ఏలూరు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: వివిధ చట్టాల స్వరూప స్వభావాలను, జిల్లా న్యాయస్థాన పరిధి మారుస్తూ పూర్వపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.తుకారాంజి తీసుకున్న నిర్ణయానికి ఏలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు నిరసన వ్యక్తం చేస్తూ విధులు బహిష్కరించారు. అనేకసార్లు ఈ విషయమై ప్రస్తుత జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా పోర్టు పోలియో న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిలకు విజ్ఞాపనలు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్క్యులర్ నెం.891ను వెంటనే రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఎటువంటి చర్యలు లేనిపక్షంలో ఈనెల 16న అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకుని తదుపరి కార్యాచరణ చేపడతామని అసోసియేషన్ అధ్యక్షుడు అబ్బినేని విజయకుమార్ అన్నారు. చింతలపూడి, భీమడోలు న్యాయవాదులు విధులను బహిష్కరించి మద్దతు తెలిపారన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.అమరశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి.సురేష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూళ్లలో బాలుడు అదృశ్యం

పూళ్ల(భీమడోలు), న్యూస్‌టుడే: పూళ్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థి అదృశ్యమైన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఆ బాలుడుని అతని మేనమామే అపహరించి ఉంటాడన్న సమాచారం అందడంతో స్థానిక పోలీసులు రంగంలోకి దిగారు...గ్రామస్థులు, భీమడోలు పోలీసుల కథనం మేరకు...పూళ్లలోని కృష్ణ కాలనీ ప్రాంతానికి చెందిన అంగడాల వాసు స్థానిక ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 8న పాఠశాలకు వెళ్లిన విద్యార్థి మధ్యాహ్నం నుంచి అదృశ్యమయ్యాడు. ఈ విద్యార్థికి తండ్రి లేడు. తల్లి జీవనోపాధి కోసం కువైట్ దేశం వెళ్లారు. అతను పూళ్లలోని అమ్మమ్మ యండా ముత్యాలు ఇంటివద్ద ఉంటూ చదువుకుంటున్నాడు. ముత్యాలు కుమారుడైన యండా అప్పన కూడా ఆమె వద్దే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో అనుమానస్పదంగా వ్యవహరిస్తున్న బాలుడి మేనమామను గట్టిగా నిలదీసి పోలీసులకు అప్పగించారు. బాలుడి అమ్మమ్మ ముత్యాలు బాలుడి అదృశ్యంపై భీమడోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రైతులకు విశ్రాంతి కరవు



నిరుపయోగంగా రైతు విశ్రాంతి భవనం

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: రైతులు పండించిన పంట ఉత్పత్తుల క్రయ విక్రయాల ద్వారా కోట్లాది రూపాయలు ఆదాయం ఆర్జిస్తున్న వ్యవసాయమార్కెట్ యార్డులో రైతులకు కనీస సదుపాయాలు కల్పించటంలో యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి కనబరుస్తోంది. దూర ప్రాంతాల నుంచి వస్తున్న రైతులు విశ్రాంతి తీసుకోవటానికి కూడా సరైన సదుపాయాలు కల్పించలేని దుస్థితి నెలకొంటోంది. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్తితులు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. అధికారులు మార్కెట్‌యార్డులను తనిఖీలు చేయటానికి, పరిశీలించటానికి వచ్చినపుడు మాత్రం సంబంధిత సిబ్బంది హడావిడి చేసి ఆపై మిన్నకుంటున్నారు. ఆరుగాలం శ్రమించి పంటలను మార్కెట్‌యార్డుకు తీసుకొస్తున్న అన్నదాతల పట్ల అలసత్వ వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా ఇక్కడ నుంచి నిమ్మకాయలు అధిక సంఖ్యలో ఇతర ప్రాంతాలకు ఎగుమతులు అవుతుంటాయి. నిత్యం వందలాది మంది రైతులు ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి నిమ్మకాయలను తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. రాష్ట్రంలో 10 మార్కెట్ కమిటీల్లో ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టగా జిల్లాలో ఏలూరు వ్యవసాయమార్కెట్ కమిటీలో ప్రవేశపెట్టారు. కోట్లాది రూపాయల వ్యయంతో జంబో షెడ్లు నిర్మించారు. ఇక్కడ నుంచి ఏటా సుమారు 2000 లారీలకు పైగా నిమ్మకాయలు ఇక్కడ నుంచి దేశంలోని కలకత్తా, దిల్లీ, తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. నిమ్మకాయల క్రయ విక్రయాల ద్వారా ఏటా రూ.2 కోట్లుకు పైగా ఆదాయం సమకూరుతుంది. జిల్లాలోని పెదవేగి, కామవరపుకోట, ద్వారకాతిరుమల, లింగపాలెం, చింతలపూడి తదితర మండలాల నుంచి రైతులు ఇక్కడికి నిమ్మకాయలు తీసుకొచ్చి విక్రయిస్తారు. వీరు విశ్రాంతి తీసుకోవటానికి కనీస సదుపాయాలు కరవయ్యాయి. వీరికి విశ్రాంతి కల్పించేందుకు నిర్మించిన భవనంలో కనీస సదుపాయాలు లేక నిరుపయోగంగా మారింది. రైతులకు రాయితీపై అల్పాహారం, భోజనసదుపాయాలు కల్పించాల్సి ఉన్నప్పటికి కనీసం క్యాంటీన్ సదుపాయం లేదు. దీంతో విశ్రాంతి కోసం ఏలూరు నగరంలోని లాడ్జిల్లో అద్దెకు ఉంటూ, హోటళ్లల్లో అధిక రేట్లకు అల్పాహారం, భోజనం చేస్తున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశ్రాంతి భవనంలో మంచాలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం అధ్వానంగా మారాయి. భవనంలోపలి పరిస్తితి చూస్తే శరీరం గగుర్పొడుస్తోంది. మార్కెట్ కమిటీలో పనిచేసే సిబ్బంది మాత్రం ఏసీ గదుల్లో ఉంటున్నారని ఎక్కడో దూరప్రాంతాల నుంచి వస్తున్న రైతులకు మాత్రం కనీస సదుపాయాలు కల్పించకపోవటం శోచనీయం. రైతుల సంక్షేమం కోసం లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నట్లు అధికారులు లెక్కల్లో చూపుతుండటం గమనార్హం. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి విశ్రాంతి భవనంలో కనీస వసతి సదుపాయాలు కల్పించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మార్కెట్ ఉన్నత శ్రేణి ప్రధాన కార్యదర్శి ప్రభాకరరావు న్యూస్‌టుడేతో మాట్లాడుతూ రైతులకు కనీస సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



పగిలిన విశ్రాంతి భవనం తలుపు అద్దాలు



విశ్రాంతి భవనం గేటుకు వేసిన తాళాలు



మూలకు చేరిన మంచాలు



ఇటీవల మార్కెటింగ్‌శాఖ కమిషనర్ వచ్చినపుడు మంచాలపై పరచిన దుప్పట్లు



అధ్వానంగా మరుగుదొడ్లు

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Jubilee Inst. of Fashion Design Offering: District wise Franchisee. Start u r own Institute. Low Invest. Ph: 8897375861.

పుట్టగొడుగులు పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే అధిక ఆదాయం సంపాదించండి. ఒక్కరోజు శిక్షణ మీ ఇంటి వద్దకు వచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రోడక్ట్స్ ✆ 93923 71493.

థర్మోకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

రూ.75,000/-లకే పేపర్ ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం, గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్ర॥ Cell: 91548 29851.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు(మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

ఆర్గానిక్ కంపెనీ కొరకు మండలం/ తాలూకా స్థాయిలో Stock పాయింట్ కావలెను. Rent + జీతం + కమీషన్ (4000/- + 12,000 + 5%) కలదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

EDUCATION

DISTANCE EDUCATION

ONE SITTING/ Year wise 10th, Inter, డిగ్రీ/PG, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, Diploma, B.Tech. SV, Rjy. ✆ 78424 24824, 84999 94456.

PEOPLE CARE

OLD AGE HOME

సత్యం ఓల్డేజ్ హోం సత్రంపాడు, ఏలూరు, వృద్ధులు, పక్షవాతం మంచాన ఉన్నవారికి అన్ని సదుపాయాలతో సం॥ 84659 22333/ 72889 54321.

REAL ESTATE

FLAT FOR SALE

A.P. నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ. 16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

1 లక్షకే తూ॥ఫే 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఏవరికైనా!!! 93937 22222, 93942 36699.

PLOT FOR SALE

రాజధాని అమరావతికి అతిచేరువలో నిడుముక్కలలోని VL హౌసింగ్ వారి CRDA LP No. 24/2017/Gntలో 177 చ॥గ॥ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 83329 22223.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 92464 60822.

ఫ్లాష్.. ఫ్లాష్ SS infra వారి నూతన వెంచర్, RJY ఎయిర్‌పోర్ట్ 2KM దూరంలో GUDA లేఅవుట్ చేయబడుచున్న మా వెంచర్‌లో ఫ్లాట్స్, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ ఫ్రీ బుకింగ్ కొరకు సంప్ర: 70% లోన్ సదుపాయం. సెల్: 96427 77736, 73307 11345.

REPAIRS

LED, LCD లు, A/C లు, ఫ్రిజ్‌లు, మైక్రో ఓవెన్సు అన్ని కంపెనీలు సీనియర్ టెక్నీషియన్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist LDE, LCD లు గ్యారంటీగా చేయబడును. సోని ఎలక్ట్రానిక్స్. 74163 46036.

TO-LET

ఏలూరు– మినీ బైపాస్ పోస్టల్ కాలనీ విజయగార్డెన్స్‌లో K.K. టవర్స్ నందు P.L.No: 504 పడమర ఫేసింగ్ అద్దెకు కలదు. సంప్రదించండి: 94933 05412.

JOBS

Wanted Fresh Graduates Male Below 25. Fluent in English for Post of Medical Rep. Salary + Allowances: 18,000/-. Venue On: 12-08-17, 10 A.M to 1.P.M. at Hotel Vishnu Residency, Opp: Ratna Palace, Mainroad, Rajahmundry. Contact: 92466 71435

Marketing Executives Data Entry Operators & Software Developers are Needed at Eluru. ✆ 99519 96171, 94418 55841.

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడుముక్కల గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్లు మీ జిల్లాలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83318 22223.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 16000/- + O.T లు, భోజనం+రూమ్ ✆ 8142900853/ 8297786201.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ వారికి రికవరీ & కోర్టు వర్క్ చేయుటకు 30 సం॥ల లోపు వయస్సు కలవారు కావలెను. అర్హత, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. అర్హత: ఇంటర్/ డిగ్రీ. ✆ 99599 12922, 86865 06068.

SBI లైఫ్‌లో అడ్వైజర్ల నియామకము. అ: 10th. వ: 30 సం॥పై. రిటైర్డ్ ఎంప్లాయిస్, గృహిణులు, వ్యాపారస్తులు, నిరుద్యోగులు, పోస్టల్ చిట్స్ వార్కి ప్రాధాన్యత. ✆ 95023 60817.

హాస్టల్‌లో ఉండి పనిచేయుటకు ఏబాదరబందీ లేని లేడీ వార్డెన్లు Q: ఇంటర్/ డిగ్రీ, వంట మనుషులు కావలెను. జీతం + వసతి + భోజనం. సంప్ర॥ ఇంటి నెం.107, మున్సిపల్ కాలనీ, Rjy. ✆ 73860 96289.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, రాజమండ్రి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 7661801231

ఫీజులేదు. Hydలో క్యాటరింగ్ బాయ్స్ కావలెను. Age:18-25. జీతం: 10 వేలు నుండి 13,500/- రూం+ మీల్స్ ఫ్రీ, యునిఫాం ఫ్రీ. Ph: 9182665750/ 9885283513

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 8 వేలు, భో+వసతి ఫ్రీ. సం॥ పాస్టర్ శామ్యేల్. ✆ 95736 02911/ 83418 26233.

రాజమండ్రి, తంటికొండ, కాకినాడ, తునిలలో ప్రా॥కం॥లు, ATMsలో సెక్యూరిటీ గార్డ్స్, సె॥సూ॥, డ్రైవర్స్ - జీ: 6500 to 9500/-, రూం + భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

శ్రీకృష్ణ సుజుకి: ఏలూరు, JRG, H.జంక్షన్, తణుకు, BVM, TPG బ్రాంచ్‌కు సేల్స్ మేనేజర్స్ (3 సం॥ అనుభవం), & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 93937 94846.

ఏలూరు దినకర హోం అప్లయన్‌సెస్‌లో పనిచేయుటకు మరియు హోంనీడ్స్ రిపేర్ చేయుటకు మెకానిక్ కావలెను. జీతము.6,000/- ఆపైన. సంప్ర॥ 92959 58885.

భీమవరం VIDEOCON సర్వీస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన లేడి రిసెప్షనిస్ట్ కావలెను. Cont: 96666 47476.

ఇంటిపని, వంటపని చేయుటకు ఏ బాదరాబందీలేని మహిళ ఏలూరులో పనిచేయుటకు కావలెను. చదువుకున్న వారికి ప్రాధాన్యత. సంప్ర: 94400 78134.

RELANCE, BIGBAZARలోకి (సిట్టింగ్, నో టార్గెట్ జాబ్స్) రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, ఫ్లోర్ ఎగ్జిక్యూటివ్స్, క్యాషియర్స్ కావలెను. M/F, Q: SSC - డిగ్రీ, వ: 19-28. ✆ 99664 03491.

తణుకు నందు ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జంట్‌గా కావలెను. సంప్ర॥ 96032 25111.

భీమవరం RTC డిపోలో A/C బస్‌లో పనిచేయుటకు అటెండర్స్ కావలెను. ✆ 77802 10799.

సూర్య హాస్పటల్, కొవ్వాక (ఏలూరు నుండి 7 కి.మీ) నందు ఫుల్‌టైం రిసెప్షనిస్ట్ (F), ఫార్మసిస్ట్ (F), నర్సులు (F), ల్యాబ్ & X-Ray టెక్నీషియన్ (M/F), P.A. (M) కావలెను. వసతి, భోజన సదుపాయం కలదు. ✆ 90104 20771, 94905 20771.

ఆదర్శ స్కూలు సజ్జాపురం తణుకు నందు 6th to 10th ఇంగ్లీషు ప్రైమరి తరగతులు. 1st to 5th మ్యాథ్స్ & సైన్సు బోధించుటకు అర్హులైన వారు కావలెను. Cont Cell: 98855 66899. Ph: 08819 225327.

కేంద్ర ప్రభుత్వంవారి ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్సు ట్రైనింగ్ ఇచ్చుటకు జిల్లాలోని అన్ని మండలాల నుండి ఆసక్తిగలవారు సంప్రదించండి. మంచి ఆదాయం కలదు. ✆ 99598 29898, 79978 10444.

ప్రముఖ రెడీమేడ్ మ్యాన్‌ఫాక్చరింగ్ కంపెనీ కొరకు ఆపరేటర్స్ 20 No's, క్వాలిటీ కంట్రోలర్స్ -2, టెక్నీషియన్స్ -2 కావలెను. ఉచిత వసతి కలదు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 90307 52911.

DRIVERS

ఏలూరు వీనస్ ఆక్వాలో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ మరియు హెవి వెహికల్, లైట్ వెహికల్ డ్రైవర్లు కావలెను. సంప్రదించండి. ✆ 94419 65413.

TOURS & TRAVELS

Sep -15: కావేరి పుష్కర యాత్ర రామేశ్వరం, గురువాయురు 31 క్షేత్రాలు 10 రో॥ ★ Sep -26: పూరి యాత్ర 5 రో॥ విఠల్ మహాలక్ష్మి టూర్స్. ✆ Ph: 9849677544.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.43 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.43 పై॥



విద్యాసంస్థల బంద్ ప్రశాంతం



నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాల ఐకాస ఆధ్వర్యంలో జిల్లాలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ముందుగా ప్రకటించడంతో జిల్లాలోని పలు విద్యా సంస్థల యాజమాన్యాలు తమ పాఠశాలలు, కళాశాలలకు గురువారం సెలవు ప్రకటించారు. కొన్ని చోట్ల తెరిచిన వాటిని విద్యార్థి సంఘాల నాయకులు మూయించారు. బంద్ నేపథ్యంలో ఏలూరు నగరంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రామ్మోహన్ మాట్లాడుతూ అన్ని విద్యా సంస్థల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కార్పొరేట్ విద్యాసంస్థలను నడిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.సాయికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు దాటినా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏవిధమైన చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అప్పలస్వామి మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో రుసుముల నియంత్రణకు ప్రత్యేక చట్టాన్ని అమల్లోకి తేవాలన్నారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కె.నాని, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి కె.అనిల్, నాయకులు ఏ.శరత్‌చంద్ర, సీహెచ్ మణికంత, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'మధురాన్నం పేరిట నాసిరకం భోజనం'

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: మధురాన్నం పేరిట విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారని ఏపీ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ బేబి, ఎ.శ్యామలారాణి గురువారం ప్రకటనలో ఆరోపించారు. గోదావరి చైతన్య ట్రస్టు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలోని సంజీవనగర్ పురపాలకోన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తెలిపారు. అన్నంలో రాళ్లు, పురుగులు ఉంటున్నాయని, నీళ్ల పప్పుచారుతో చాలీచాలని విధంగా పెడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఏజెన్సీల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పదార్థాలు అందించేవారన్నారు. తక్షణమే గోదావరి చైతన్య ట్రస్టు నిర్వాహకులపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

13న బేస్‌బాల్ సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక

పెదవేగి, న్యూస్‌టుడే: బేస్‌బాల్ సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్ల ఎంపిక ఈ నెల 13వ తేదీన ఆదివారం పెదవేగిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అచ్యుతరావు, కార్యదర్శి కె.రంగారావులు తెలిపారు. ఉదయం పది గంటలు నుంచి ఎంపికలు మొదలవుతాయని ఇందులో పాల్గొనేవారు నిర్ణీత సమయానికి హాజరుకావాలన్నారు.

12న ఏపీటీఎఫ్ సమావేశం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ జిల్లా ఉప కమిటీ సమావేశం ఈనెల 12న స్థానిక ఇష్టూ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బీఏ సాల్మన్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథులుగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగవరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్ విచ్చేస్తారన్నారు. ఏపీటీఎఫ్ ఉప కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ.100
బొచ్చె	– రూ.100
మోసు	– రూ.65
ఫంగస్	– రూ.60
కొర్రమేను	– రూ.400
పండుగొప్ప	– రూ.450
పీతలు	– రూ.550

వెనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ.710
30 కౌంటు	– రూ.420
40 కౌంటు	– రూ.370
50 కౌంటు	– రూ.330
60 కౌంటు	– రూ.320
70 కౌంటు	– రూ.280
80 కౌంటు	– రూ.270
90 కౌంటు	– రూ.250
100 కౌంటు	– రూ.240

నిమ్మకాయల ధరలు



ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ. 2000
మోడల్(సగటు)	రూ. 1500
కనిష్ఠం	రూ. 1000

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	10–08–17	9–08–17
22 క్యారెట్ల బంగారం	రూ. 27,580	రూ. 27,230
24 క్యారెట్ల బంగారం	రూ. 29,490	రూ. 29,140
వెండి కిలో	రూ. 38,930	రూ. 38,050

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -79, రిటైల్ ధర -93, చికెన్ విత్ స్కిన్ - 130, చికెన్ స్కిన్‌లెస్ - 153

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	9,000
పాత కాయ చిన్నసైజు	7,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	8,500
కొత్త కాయ పెద్దసైజు	8,000
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

పొగాకు ధరలు



జిల్లాలోని అన్ని పొగాకు వేలం కేంద్రాల్లో మంగళవారం జరిగిన పొగాకు అమ్మకాలధరలు కేజీ ఒక్కింటికి రూ.లలో.

వేలం కేంద్రం	గరిష్ఠ ధర	కనిష్ఠ ధర	సగటు ధర
దేవరపల్లి	195	105	174.16
గోపాలపురం	193	105	170.73
కొయ్యలగూడెం	195	107	176.48
జంగారెడ్డిగూడెం–1	193	102	166.01
జంగారెడ్డిగూడెం–2	190	108	172.03



వసతి.. రూ.500: అక్టోబరు 9 నుంచి 11 వరకు, 15, 16, 25 నుంచి డిసెంబరు 7 వరకు ఖాళీలున్నాయి.

రూ.100: అక్టోబరు 9 నుంచి 11 వరకు, 15, 16, 25 నుంచి డిసెంబరు 7 వరకు ఖాళీలున్నాయి.

రూ.50: ఖాళీలు లేవు.

శ్రీనివాసం(రూ.200): సెప్టెంబరు 14, 17, 18 నుంచి 20 వరకు, అక్టోబరు 4, 8 నుంచి డిసెంబరు 7 వరకు ఖాళీలున్నాయి.

రూ.300: (శీఘ్ర దర్శనం) ఆగస్టు 21 నుంచి 23 వరకు, 27 నుంచి సెప్టెంబరు 4 వరకు, 6 నుంచి 18 వరకు, 20 నుంచి 26 వరకు, 27 నుంచి నవంబరు 31 వరకు ఖాళీలున్నాయి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు ఏలూరు: 08812-232073

ప్రతి మంగళవారం సెలవు వెబ్‌సైట్: www.ttdsevaonline.com

దేవుడా..!


దెందులూరు మండలం సోమవరపుపాడులోని జనార్దనస్వామి ఆలయం

(మొదటిపేజీ తరువాయి) భూములుగా నమోదై ఉన్నాయి. ఈ మేరకు వీటిపై ధాన్యం రూపంలో ఆలయానికి ఆదాయం లభించినట్లు వివరాలున్నాయి. అయితే అప్పటి నుంచి వాటికి సంబంధించిన వివరాలు రెవెన్యూ శాఖకు చేరకపోవటంతో ఆర్‌ఎస్‌ఆర్, అడంగళ్‌లలో భూములు దేవస్థానం పేరిట నమోదు కాలేదు. దేవాదాయ శాఖ కూడా ఎన్నో ఏళ్లుగా పట్టించుకోలేదు. దీంతో ఈ భూములు పరాధీనమైపోయాయి.

నత్త నడకన కార్యాచరణ

ఈ భూములు దేవస్థానానికి చెందినవని పేర్కొంటూ 2013 ఏప్రిల్ 4న ఆలయ ఈవో ఎం.రాధ అప్పటి ఏలూరు తహశీల్దారు ఏజీ చిన్నికృష్ణకు సమగ్ర వివరాలతో లేఖను అందజేశారు. స్పందించిన తహశీల్దారు 2013 ఏప్రిల్ 17న ఆర్‌వోసి సంఖ్య 155/2013 (ఎస్) సూచికతో ఆ భూముల అనుభవదారులకు నోటీసులు పంపారు. లింకు దస్త్రాలతో 2013 ఏప్రిల్ 27న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విచారణకు ఆలయ ఈవో హాజరయ్యారు. నోటీసులు అందుకున్న భూముల అనుభవదారులు హాజరుకాక పోవటంతో విచారణ వాయిదా వేశారు. ఇక అంతే ఆ తర్వాత రెవెన్యూ అధికారులు విచారణ చేసింది లేదు, దేవస్థానం పేరిట పాసు పుస్తకాలు ఇచ్చింది లేదు. 2014 ఏప్రిల్ 24, 2015 మే 26, 2016 అక్టోబరు 20 తేదీలలో అలా ఏడాదికో మారు ఆలయ ఈవో మొక్కుబడి చందాన తహశీల్దారు కార్యాలయానికి లేఖలు రాసి ఊరుకున్నారు. ఆ లేఖలకు రెవెన్యూ అధికారులు స్పందించింది లేదు. ఇక్కడ ఎకరం భూమి విలువ మార్కెట్‌ధరల్లో రూ.70 లక్షలు ఉంటుంది. ఆ లెక్కన దేవస్థానం భూమి 2.34 ఎకరాలు విలువ రూ.1.63 కోట్లు ఉంటుంది.

జనార్దనుడి భూములకు రెక్కలు

నగరానికి 3 కి.మీ. దూరంలోగల దెందులూరు మండలం సోమవరప్పాడు గ్రామంలోని శ్రీజనార్దనస్వామి ఆలయానికి సోమవరప్పాడు గ్రామంలో 3.25 ఎకరాల భూములున్నాయి. సర్వే సంఖ్య 233/3లోగల 2.02 ఎకరాల భూమి దేవస్థానం అధీనంలోనే ఉంది. సర్వే సంఖ్య 233/4లోగల 1.23 ఎకరాల భూమికి రెక్కలు వచ్చాయి. ఆర్‌ఎస్‌ఆర్, అడంగళ్, దేవస్థానం దస్త్రాలలో ఈ భూమి దేవస్థానానికి చెందినదని స్పష్టంగా ఉంది. కనీసం దేవస్థానం పేరిట పట్టాదారుపాసు పుస్తకాలు తీసుకునేయత్నం ఏదీ దేవాదాయ శాఖ అధికారులు చేపట్టకపోవటం విశేషం. ఇక్కడ ఎకరం భూమి విలువ మార్కెట్ ధరల్లో రూ.40 లక్షలు ఉంటుంది. ఆ లెక్కన రూ.49 లక్షల విలువైన భూమి పరుల పరమైంది.

ఆ భూములు దేవస్థానానివే

మల్కాపురంలోని సీతారామస్వామి ఆలయానికి చెందిన సర్వే సంఖ్యలు 163, 278, 280/1 లలోగల 2.34 ఎకరాల భూములు దేవస్థానానికి చెందినవి. అలా ఆలయ దస్త్రాలలో స్పష్టంగా ఉంది. పట్టాదారు పాసు పుస్తకాలు దేవస్థానం పేరిట ఇవ్వాలని 2013 నుంచి ఏలూరు తహశీల్దారు కార్యాలయానికి లేఖలు అందజేస్తూనే ఉన్నాం. ఈ భూములపై ఎటువంటి క్రయవిక్రయాలు జరగకుండా రిజిస్ట్రేషన్ శాఖలో 22ఎ1సి చేయించాం. రెవెన్యూ సమన్వయంతో ఆలయ భూములు పరిరక్షిస్తాం. తదుపరి చట్టపరంగా చర్యలు చేపడతాం

- ఎం.రాధ, ఈవో సీతారామస్వామి ఆలయం, మల్కాపురం.

విచారణ చేపట్టి చర్యలు

మల్కాపురంలోని సీతారామస్వామి ఆలయానికి చెందిన భూముల ఆక్రమణల అంశం మాదృష్టికి రాలేదు. ఈ విషయమై విచారణ చేసి తగిన చర్యలు చేపట్టి ఆలయ భూములను పరిరక్షిస్తాం.

- రవిచంద్ర, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఏలూరు మండలం.

కార్యాచరణ ప్రారంభిస్తాం

సోమవరపుపాడులోని జనార్దనస్వామి ఆలయానికి సోమవరపుపాడులో సర్వే సంఖ్య 233/4లోగల 1.23 ఎకరాలు దేవస్థానానికి చెందినవని ఇటీవల గుర్తించాం. పరాధీనమైన ఈభూములపై ఎటువంటి క్రయవిక్రయాలు ఇకపై జరగకుండా రిజిస్ట్రేషన్ శాఖకు నివేదిక పంపి 22ఎ1సి చేయించాం. భూములపై పట్టాదారుపాసు పుస్తకాలు, యాజమాన్య పత్రాలకోసం దెందులూరు తహశీల్దారు కార్యాలయానికి దరఖాస్తుచేస్తాం. దేవాలయం సెక్షన్ 43 దస్త్రంలో కూడా వివరాలు నమోదు చేయించాం. ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి తదుపరి కార్యాచరణ చేపడతాం.

- వి.ఆంజనేయరాజు, కార్యనిర్వహణాధికారి, జనార్దన స్వామి ఆలయం, సోమవరప్పాడు.

ముందస్తు సాగు...మందగమనం

(మొదటిపేజీ తరువాయి) అవకాశాలు కనిపిస్తున్నాయి.

జిల్లాలో మొత్తంగా 2.70 లక్షల హెక్టార్ల విస్తీర్ణం ఉండగా వీటిలో అగ్రభాగం వరి సాగవుతుంది. వరి సాధారణ విస్తీర్ణం ఈ ఖరీఫ్‌లో 2.23 లక్షల హెక్టార్లయితే దీనిలో ఇప్పటికి 2.09 లక్షల హెక్టార్లలో సాగు మొదలైంది. వాస్తవానికి వరిలో ముందస్తు సాగు చేయాలని నిర్ణయించారు. దీనిప్రకారం జులై రెండో వారం నాటికి నాట్లు, అక్టోబరు నాటికి కోతలు కూడా పూర్తయితే నవంబరులో తుపాన్లు వచ్చినా ఇబ్బంది ఉండదనే లక్ష్యంతోపాటు రెండోపంట కూడా త్వరితగతిన పూర్తిచేసి మూడోపంటగా అపరాలు వేయడం ద్వారా అటు పంటలకు ఇటు రైతుకు ఆర్థికంగా ఆదాయం కలిగించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖ కూడా ప్రణాళిక రూపొందించడంతోపాటు అదేసమయంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచారు. ఇదంతా జరగాలంటే కచ్చితంగా సాగునీరు ముందుగా ఇవ్వాలనే లక్ష్యంతో జూన్ 1వ తేదీకే సాగునీటిని అందించారు. అన్నీ సవ్యంగానే జరిగాయి. రైతులను కూడా సిద్ధం చేయాలని నిర్ణయించారు. అయితే వ్యవసాయ శాఖపరంగా సిబ్బంది అనుకున్న స్థాయిలో లేకపోవడంతో రైతులకు సమాచారం ఆశించిన స్థాయిలో వెళ్లలేదు. నారుమళ్ల వరకూ బాగానే వేసే విధంగా రైతులను ప్రోత్సహించినా నాట్లు వేయడంలో మాత్రం కొంత మందగమనం కనిపించింది. దీనికారణం సాగు నీరు శివారు పొలాలకు రాకపోవడమే. నారుమళ్లకు కొద్దిపాటి తడి ఉంటే సరిపోవడంతో నారుమళ్లు వేసిన రైతులు నాట్ల వద్దకు వచ్చేటప్పటికి అంత చురుగ్గా కదల్లేక పోయారు. దీంతో జులై మూడోవారం నాటికి 95.9 శాతం నారుమళ్లు సిద్ధంగా ఉండగా అప్పటికి 1.27 లక్షల హెక్టార్లలో నాట్లుపడ్డాయి. అంటే సాధారణ విస్తీర్ణం 2.23 లక్షలతో పోల్చితే 56.97 శాతం నాట్లు పడ్డాయి. అంటే అధికారుల లక్ష్యంమేరకు అక్టోబరు నెలాఖరుకుగాని, నవంబరు మొదటి వారానికిగాని ఈ పంట చేతికి రానుంది. మిగిలిన విస్తీర్ణం మొత్తం ఎప్పటి మాదిరిగానే నవంబరు నెలాఖరునాటికే సాగు కానుంది.

* పసుపు, మిర్చి, ఉలవలు, రాగులు, జొన్నల సాధారణ విస్తీర్ణం తక్కువే అయినా ఒక హెక్టారులో కూడా సాగు ప్రారంభం కాలేదు

వర్షాలు అంతంతమాత్రమే...

జిల్లాలో సాధారణ వర్షపాతం 1153 మిల్లిమీటర్లుకాగా మొత్తం 48 మండలాలకుగానూ పదింటిలో సాధారణం కంటే అధికంగానూ, 32 మండలాల్లో సాధారణం వర్షపాతం, 6 మండలాల్లో సాధారణం కంటే 20 నుంచి 59 శాతం తక్కువగానూ నమోదైంది. ఆగస్టులో 80.4 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతంకాగా దీనిలో 42.13 మిల్లీమీటర్లు కురిసింది. 47.6 శాతం తగ్గింది. జూన్, జులై, ఆగస్టుకు సంబంధించి 445.3 మిల్లిమీటర్లు సాధారణ వర్షపాతం కాగా దీనిలో 449.1 మిమీ మేర వర్షం కురిసింది. కొంత అధికంగానే కురిసినట్లుగా కనిపిస్తున్నా మెట్ట పంటలు అధికంగా సాగయ్యే ఆగస్టులో వర్షాలు ముఖం చాటేయడం పంటలపై ప్రభావం చూపింది. వీటిపై వ్యవసాయశాఖ జేడీ గౌసియా బేగం 'ఈనాడు'తో మాట్లాడుతూ ముందస్తు సాగు పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. కొన్నిచోట్ల వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నాట్లు ఆలస్యంగా పడ్డాయన్నారు. మెట్టపంటలకు ఇంకా సమయం ఉందని చెప్పారు.

పార్వతీ, అన్నపూర్ణమ్మ, ఆదిలక్ష్మి అమ్మవార్లకు ఘనంగా 'ఆడబడుచు సారె'

గునుపూడి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే : శ్రావణ మాసం పురస్కరించుకుని ఉమా సోమేశ్వర జనార్దనస్వామివార్ల కార్తీకమాస అన్నసమారాధన కమిటీ సభ్యులు, భక్తుల సంయుక్త ఆధ్వర్యంలో గునుపూడి గ్రామదేవత ఆదిలక్ష్మి అమ్మవారికి, సోమేశ్వరాలయంలో కొలువైన పార్వతీ, అన్నపూర్ణమ్మవార్లకు గురువారం 'ఆడపడుచు సారె' అందించారు. అయ్యప్పస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ వార్ల ఆలయానికి ముందుగా సారె అందించగా ఆలయ ఈవో తోట శ్రీనివాస్‌రావు, ఆలయ సేవా సంఘం సభ్యులు స్వాగతం పలికారు. ఆలయ అర్చకుడు శేష అమ్మవారి ఆశీస్సులు అందించారు. అనంతరం ఊరేగింపుగా సోమేశ్వరజనార్దనస్వామి ఆలయానికి రావడంతో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ వేగేశ్న రంగరాజు, సభ్యులు స్వాగతం పలికారు. పార్వతీ, అన్నపూర్ణమ్మలకు సారెను అందజేయగా ఆలయ ప్రధానార్చకులు సోంబాబు, రామకృష్ణ అమ్మవార్ల ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించి ఆశీస్సులు ప్రసాదం స్వీకరించారు.


పార్వతీ, అన్నపూర్ణమ్మలకు ఆడపడుచుసారె తీసుకుని వస్తున్న భక్తులతో సోమేశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్, సభ్యులు

పొలం బాట..

క్షేత్ర సాగులో వ్యవసాయ కళాశాల విద్యార్థులు

నైపుణ్య పూదోట

అవనిపై పెంచుకున్న మమకారం వారిని వ్యవసాయ విద్యవైపు పయనించేలా చేసింది. పొలమే ప్రయోగశాలగా అధిక దిగుబడులే లక్ష్యంగా వీరు చేస్తున్న ప్రయత్నాలు వ్యవసాయానికి ఊపిరి పోస్తున్నాయి. నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తూ వారికి సాగులో సలహాలు, సూచనలు అందిస్తున్నారు. భూమినే నమ్ముకున్న రైతన్నకు ఆధునిక సేద్య పద్ధతులపై చైతన్యదీప్తిని రగుల్చుతున్నారు. దీంతోపాటు విద్యార్థులు సాగులో మెలకువలను నేర్చుకుంటూ తమ బంగారు భవితను పూబాటగా మలుచుకుంటున్నారు.



వరి నారుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

రామన్నగూడెం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు. వీరు తమ ప్రాజెక్టు వర్కులో భాగంగా తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడేన్ని సందర్శించారు. మూడు నెలల పాటు గ్రామంలోనే ఉండి సేద్యంపై అధ్యయనం చేయనున్నారు. ఉదయం, సాయంత్రం రైతులతోపాటు పొలాల్లో పర్యటిస్తూ వరి, చెరకు పంటలను ఆశించే తెగుళ్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నారు. వీటితోపాటు సాగులో ఎలాంటి పద్ధతులు అవలంబిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చు వంటి వివరాలపై అవగాహన కల్పిస్తూ శ్రమ జీవికి చేయూతనిస్తున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలనతో..

పుస్తకంలోని అంశాలు మస్తకంలోకి చేరినంత మాత్రాన చదువు పూర్తయినట్లు కాదు. క్షేత్రస్థాయి పరిశీలన వల్ల మాత్రమే నిజమైన విద్య రూపుదిద్దుకుంటుంది. ఇలా పరిశీలన ద్వారా సంతరించుకున్న జ్ఞానాన్ని విద్యార్థులు తమ ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అనువర్తింపజేసుకోగలుగుతారు. అందుకే ప్రభుత్వం వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులకు క్షేత్రస్థాయి పరిశీలనను ఓ ప్రాజెక్టుగా రూపొందించి అమలు చేస్తోంది. దీనిలో భాగంగా విద్యార్థులు పొలంబాట పడుతున్నారు. వ్యవసాయంలో ప్రధాన పంటలైన వరి, చెరకు పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు రైతుల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేస్తున్నారు. ప్రస్తుతం వరి పొలాలకు తాటాకు తెగులు, ఆకు ముడత, కాండం తొలుచు పురుగు ఆశించినట్లు గుర్తించారు. పొలాలకు ఆశించిన చీడపీడలు, తెగుళ్ల నివారణకు పిచికారీ చేయాల్సిన మందుల వివరాలను తెలియజేయటంతోపాటు ఆ మందుల ప్రభావం ఎలా ఉంటుందో తెలుసుకునేందుకు వారే నేరుగా మందులను పిచికారీ చేస్తుండడం విశేషం.

ప్రాజెక్టు వర్కులో నిమగ్నమైన వైనం

అన్నదాత సేవలో తరించాలని..



తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురం గ్రామానికి చెందిన ఇతని పేరు **పాకలపాటి కుసుమాకర్.** తండ్రి అప్పారావు రైతు. తల్లి పార్వతి గృహిణి. కుసుమాకర్ రైతు కుటుంబం నుంచి రావడంతో చిన్నప్పటి నుంచి వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నాడు. ఆ దిశగా తల్లీదండ్రులు కూడా ప్రోత్సహిస్తున్నారు. మండల వ్యవసాయాధికారిగా ఉద్యోగం సాధించి రైతులకు సేవ చేయాలన్నదే ఇతని జీవిత లక్ష్యం.

ప్రొఫెసర్‌గా స్థిరపడాలని



కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన ఇతని పేరు **నల్లగట్ల వినోద్‌కుమార్.** తండ్రి ప్రభాకరరావు రైతుకాగా తల్లి జ్యోతి గృహిణి. వ్యవసాయ పంటలను నిత్యం పరిశీలించడం ద్వారా భవిష్యత్తులో అన్నదాత ఏయే అంశాలపై దృష్టిసారించాలో తన అనుభవం ద్వారా తెలుసుకుంటున్నాడు. ప్రొఫెసర్‌గా ఉద్యోగం సాధించి స్థిరపడడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడు.

శాస్త్రవేత్త కావాలని..



ఇతని పేరు **నందిపాముల టోనీ మనోజ్‌కుమార్.** స్వగ్రామం కృష్ణా జిల్లా చెవుటూరు. తండ్రి అబ్రహం రైతుకాగా, తల్లి వరలక్ష్మి గృహిణి. తరగతి గదిలో ఆచార్యుల ద్వారా తెలుసుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి తెలుసుకుంటున్నారు. ఆయా పంటలకు తెగుళ్లు, చీడపీడలు ఆశించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. శాస్త్రవేత్త కావాలన్నదే ఇతని ప్రధాన లక్ష్యం.

మక్కువ పెంచుకుని..



తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఇతని పేరు **కె.వెంకటేశ్వర్లు.** తండ్రి సత్యనారాయణ రైతుకాగా, తల్లి గృహిణి. వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం ఇతను వ్యవసాయ శాఖలో ఏఈవోగా ఉద్యోగం చేస్తూనే పదోన్నతి నిమిత్తం వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్నారు. మండల వ్యవసాయాధికారిగా స్థిరపడటమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు.

సందేహాలను నివృత్తి చేస్తూ



విజయనగరం జిల్లాకు చెందిన ఇతని పేరు **వజ్రపు వెంకటేశ్వరరావు.** తనకు తెలియని ఎన్నో విషయాలను క్షేత్రస్థాయి పర్యటన ద్వారా తెలుసుకోగలుగుతున్నారు. ఆ అనుభవాలన్నీ భవిష్యత్తులో చక్కగా దోహదపడతాయని ఆశిస్తున్నారు. పంటలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేస్తూ వ్యవసాయాధికారిగా రాణించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.



ఆటలతో అందలం

ఆటలు అందలాన్ని ఎక్కిస్తాయి. ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఆయువుని పెంచుతాయి. అత్యున్నత కీర్తి శిఖరాలను ఎక్కిస్తాయి. ఉపాధికి బాటలు వేస్తాయి. క్రీడల్లో రాణించిన వారికి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఉంది. ఇన్ని బహుళ ప్రయోజనాలను గుర్తించిన విద్యార్థులు పాఠశాలలో వారికిష్టమైన క్రీడలపై దృష్టిసారిస్తున్నారు. వాటిలో రాష్ట్రస్థాయిలో రాణిస్తూ జాతీయస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికవుతున్నారు. అక్కడ రాణించడం ద్వారా మంచి గుర్తింపు పొందుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న వారు సైతం ఇందులో రాణిస్తున్నారు. పెదవేగి ఎస్‌ఎంసీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పలువురు కబడ్డీ, వాలీబాల్‌లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారు సాధించాలనుకున్న లక్ష్యాలకు క్రీడలను ఒక మెట్టుగా వినియోగించుకోవాలని చూస్తున్నారు. క్రీడా కుసుమాల అంతరంగం, పుట్టుపూర్వోత్తరాలు, వారి లక్ష్యాలు తెలుసుకుందాం..

-పెదవేగి, న్యూస్‌టుడే



డాక్టరు కావాలనేది లక్ష్యం



పేరు: మందలపు సాయి సంయుక్త
చదువు: పదో తరగతి
తల్లిదండ్రులు: అర్జునరావు, ఉషారాణి
ఊరు: ఏలూరు
రాణిస్తున్న క్రీడ: సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్
సాధించిన పతకాలు: 2017లో జంగారెడ్డిగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో బంగారు పతకం. ఇక్కడే బేస్‌బాల్ పోటీల్లో పాల్గొని వెండి పతకం సాధించింది. 2017లో కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జరిగిన స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో బంగారు పతకం..
లక్ష్యం: క్రీడల కోటాలో సీటు పొంది డాక్టరు(ఆప్తమాలజిస్ట్) అవ్వాలనేది లక్ష్యం. కలకత్తాలో జరిగే జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాను. అక్కడ రాణించడానికి నిత్యం శిక్షణ పొందుతున్నాను. తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ రెండు క్రీడల్లోనూ రాణిస్తూ జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించడానికి కృషిచేస్తాను.

వ్యాయామ ఉపాధ్యాయుడు అవ్వాలని...



పేరు: కొరపాటి రాహుల్
చదువు: తొమ్మితో తరగతి
తల్లిదండ్రులు: పోలురాజు, ప్రశాంతి
ఊరు: సానిగూడెం
రాణిస్తున్న క్రీడ: వాలీబాల్, కబడ్డీ
సాధించిన పతకాలు: 2017లో జంగారెడ్డిగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో వెండి పతకం.. 2017లో మచిలీపట్నంలో జరిగిన స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ కబడ్డీ పోటీలలో బంగారు పతకం సాధించాడు.
లక్ష్యం: రెండు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించడంతో పాటు క్రీడల కోటాలో వ్యాయామ ఉపాధ్యాయునిగా ఉద్యోగం పొందాలనేది లక్ష్యం. ప్రస్తుతం మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాను. రెండింటిలోనూ రాణిస్తూ జాతీయస్థాయిలో బంగారు పతకాలు సాధించడానికి కృషిచేస్తాను.

పోలీసు శాఖలో చేరాలి...



పేరు: పరసా ప్రియాంక
చదువు: పదో తరగతి
తల్లితదండ్రులు: నాగేశ్వరరావు, గంగారత్నం
ఊరు: వీరంపాలెం
రాణిస్తున్న క్రీడ: సాఫ్ట్‌బాల్
సాధించిన పతకాలు: 2017లో జంగారెడ్డిగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో బంగారు పతకం. 2017లో మచిలీపట్నంలో జరిగిన స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ సాఫ్ట్‌బాల్ పోటీలలో బంగారు పతకం.
లక్ష్యం: సాఫ్ట్‌బాల్ పోటీలలో జాతీయస్థాయిలో రాణించడం ద్వారా క్రీడల కోటాలో పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాలనేది లక్ష్యం. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంది. నిత్యం శిక్షణ పొందడం ద్వారా లక్ష్యాన్ని సాధిస్తాను.

జాతీయ స్థాయిలో మెరుస్తా...



పేరు: చిలకంటి పవన్‌కుమార్
చదువు: తొమ్మిదో తరగతి
తల్లిదండ్రులు: వెంకటేశ్వరరావు, రేణుకాకుమారి
ఊరు: రాట్నాలకుంట
రాణిస్తున్న క్రీడ: కబడ్డీ
సాధించిన పతకాలు: 2017లో జంగారెడ్డిగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో వెండి పతకం. 2017లో మచిలీపట్నంలో జరిగే స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ కబడ్డీ పోటీలలో బంగారు పతకం.
లక్ష్యం: మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాను. ఈ క్రీడలో జాతీయస్థాయిలో రాణించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తాను.

లక్ష్య సాధనపై దృష్టి



పేరు: ఏనుగు తారకేష్
చదువు: తొమ్మిదో తరగతి
తల్లిదండ్రులు: శ్రీనివాస్, సుజాత
ఊరు: గోపన్నపాలెం
రాణిస్తున్న క్రీడ: కబడ్డీ
సాధించిన పతకాలు: 2017లో మచిలీపట్నంలో జరిగిన స్టూడెంట్ ఒలిపింక్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో బంగారు పతకం.
లక్ష్యం: మహారాష్ట్రలో 2017లో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాను. ఈ స్ఫూర్తితో జాతీయస్థాయిలో మంచి క్రీడాకారుడుగా గుర్తింపు పొందడమే లక్ష్యం.



ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది ధ్యేయం



పేరు: గురిందపల్లి సత్యవర్ధన్ **చదువు:** 8వ తరగతి
తల్లిదండ్రులు: రవికుమార్, కుమారి
ఊరు: కొండలరావుపాలెం **రాణిస్తున్న క్రీడ:** కబడ్డీ
సాధించిన పతకాలు: 2017లో జంగారెడ్డిగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో వెండి పతకం. 2017లో మచిలీపట్నంలో జరిగిన స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ కబడ్డీ పోటీలలో బంగారు పతకం.
లక్ష్యం: మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాను. ఈ క్రీడలో జాతీయస్థాయిలో రాణించడం ద్వారా లక్ష్యాన్ని సాధిస్తాను. ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంది.

బడి బయట బాలల కోసం 'అన్వేషణ'

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే

బడిబయట బాలలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించిన నిర్వహణ బాధ్యతలను సర్వశిక్ష అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ) అధికారులకు అప్పగించింది. జిల్లాలో నిర్వహించిన 'ప్రజా సాధికార సర్వే'లో 44,365 మంది బడిబయట బాలలున్నట్లు లెక్క తేలింది. వీరిలో అనేకమంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం లేదా ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజా సాధికార సర్వేలో పేర్లు నమోదు కావడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. అటువంటి వారి వివరాలను సమగ్రంగా సేకరించడానికి గుర్తించిన బడి బయట బాలల పేర్లను 'యూడైస్'లో నమోదయ్యేలా చేయడానికి ఎస్‌ఎస్‌ఏ జిల్లా ప్రాజెక్టు ద్వారా ప్రత్యేక సర్వేను జిల్లాలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నారు.

జిల్లాలో 6 నుంచి 14 సంవత్సరాలలోపు వయసు బాలలను గుర్తించడానికి ఎస్‌ఎస్‌ఏ అధికారులు, సిబ్బంది అన్వేషిస్తున్నారు. ప్రజా సాధికార సర్వేలో గుర్తించిన బడి బయట బాలల పేర్లు యూడైస్‌లో అనుసంధానం కాలేదు. అటువంటి బాలల పేర్లను 'ఆంధ్రప్రదేశ్ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో' (ఏపీజీఈఆర్) అనే ప్రత్యేక యాప్‌లో ప్రభుత్వం రూపొందించింది. సదరు విద్యార్థుల వివరాలను చైల్డ్‌ఇన్ఫోలో అనుసంధానం చేస్తారు. బడిబయట బాలలను గుర్తించడానికి ఎస్‌ఎస్‌ఏ జిల్లా ప్రాజెక్టుకు చెందిన క్లస్టర్ రిసోర్సు పర్సన్లను (సీఆర్‌పీలు), స్కూలు కాంప్లెక్సుల ప్రధానోపాధ్యాయులను, ఐఈఆర్‌టీలను, తాత్కాలిక బోధకులను నియమించారు.



ప్రత్యేక యాప్ ద్వారా బాలల గణన

జిల్లాలో నిర్వహించిన ప్రజా సాధికార సర్వే ద్వారా వెల్లడైన విద్యార్థుల సంఖ్య	44,365
ఇప్పటివరకు నిర్వహించిన సర్వే ద్వారా యాప్‌లో అప్‌లోడ్ చేసిన విద్యార్థుల సంఖ్య	22,324
ఇప్పటివరకు ఎక్సెల్ పత్రంలో నమోదు చేసిన విద్యార్థుల సంఖ్య	17,328
జిల్లాలో ఇంకా సర్వే ద్వారా గుర్తించాల్సిన విద్యార్థుత సంఖ్య	4713

20 లోపు ప్రక్రియ ముగియాలి

జిల్లాలో గత నెల 24న ప్రారంభమైన బడి బయట బాలల అన్వేషణ కార్యక్రమం చురుగ్గా కొనసాగుతోంది. ఈనెల 20 లోపు ఈ ప్రక్రియను పూర్తిచేయాని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది.

● జిల్లాలో 'యూడైస్'లో లేని పాఠశాలలు 16 వరకు ఉన్నాయి. వీటితోపాటు ప్రభుత్వ గుర్తింపులేని పాఠశాలల్లో చదివే విద్యార్థుల వివరాలను ఎస్‌ఎస్‌ఏ సిబ్బంది సేకరిస్తున్నారు. కొన్ని పాఠశాలలకు 1 నుంచి 5వ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు పొంది... ఆపై తరగతులను కూడా నిర్వహిస్తున్నారు. అటువంటి పాఠశాలలను సైతం ఎస్‌ఎస్‌ఏ సిబ్బంది సందర్శించి బాలల సమగ్ర వివరాలను సేకరిస్తున్నారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారిని, వేరే ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజాసాధికార సర్వేలో పేర్లు నమోదై ఉన్న బాలల వివరాలను కూడా సేకరిస్తున్నారు.

బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలి



బడి ఈడు కలిగిన బాలలందరూ విధిగా బడిలోనే ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో బడిబయట బాలల గుర్తింపు కోసం నిర్వహిస్తున్న విద్యార్థి గణన ప్రక్రియ విజయవంతంగా సాగుతోంది. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన బాలలు, ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజా సాధికార సర్వేలో పేర్లు నమోదై ఉన్న బాలల సమగ్ర వివరాలను సైతం సేకరిస్తున్నాం. ఈ విధంగా జిల్లాలో బడిబయట బాలలందరినీ గుర్తించడంతోపాటు వారందరినీ బడిలో చేర్పించే ప్రక్రియను నిర్వహిస్తున్నాం.

- వి.బ్రహ్మానందరెడ్డి, సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారి



రెల్లిపేటలో 54 అడుగుల మట్టి విగ్రహం తయారీ



పెద్దపోస్టాఫీసు సమీప ప్రాంతంలో 25 అడుగుల విగ్రహం

మృణ్మయమూర్తి.. ప్రకృతి స్ఫూర్తి..!

ప్రకృతిని పూజించే పండుగల్లో వినాయక చవితి ముందుంటుంది. అలాంటి పండగ వేళ హానికారక రసాయనాలతో రూపొందించిన గణేశ విగ్రహాలతో పర్యావరణానికి హాని కలిగిస్తున్నాం. ప్రకృతి ప్రేమికుల ఆందోళనతో మార్పు కన్పిస్తోంది. ప్రకృతికి ప్రణమిల్లేలా గణేశ విగ్రహాల రూపకల్పనకు సిద్ధమవుతున్నారు. విగ్రహాల తయారీకి సహజసిద్ధ రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నార, కూరగాయాలు, పండ్లు, పిండి వంటివి వినియోగిస్తున్నారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే

జిల్లాలో అప్పుడే గణపతి నవరాత్రి ఉత్సవాల కళ కనిపిస్తోంది. ప్రతీ పల్లె, ప్రతీ పట్టణంలో ఇప్పటికే ఉత్సవాల నిర్వాహకులు పెద్దఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రతీచోట మట్టి వినాయకుని విగ్రహాలనే నెలకొల్పేలా యువత స్ఫూర్తిగా ముందుకు కదులుతోంది. గత ఏడాది జిల్లా అంతటా మట్టి విగ్రహాలకే ప్రాధాన్యమిచ్చారు. కొంత ఆర్థిక భారమైనా పర్యావరణ పరిరక్షణకే పెద్దపీట వేశారు. ఈసారి అదే బాటలో పయనిస్తున్నారు. జిల్లాలోనే అతిపెద్ద విగ్రహాలు నెలకొల్పే పాలకొల్లులో వినాయకుని మట్టి విగ్రహాల తయారీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. స్థానిక పెద్దపోస్టాఫీసు ప్రాంత త్యాగరాజ భవనం సమీపంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఏటా వినాయక విగ్రహాల ఏర్పాటులో ప్రత్యేకత ఉంటుంది. ఈసారి వినాయక జనన చరిత్ర ఘట్టాలతో కూడిన చరితామృత బాల గణపతి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. 25 అడుగుల పెద్ద విగ్రహంతోపాటు ఆరు అడుగుల మరో ఆరు విగ్రహాలను మట్టితో తీర్చిదిద్దుతున్నారు. ఇదే పట్టణంలో రెల్లిపేటలో రెల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ 54 అడుగుల ఎత్తులో శివపార్వతుల వినాయకుని విగ్రహాన్ని తయారు చేస్తున్నారు. ఈ రెండుచోట్ల వరిధనంకు చెందిన శిల్పి యింటి ప్రసాద్ పర్యవేక్షణలో ముస్తాబవుతున్నాయి. ఈ విగ్రహాల తయారీకి బంకమట్టి, ఇనుము, సర్వే కర్రలు, కొబ్బరి పీచు, ఎండుగడ్డి, బొందాలు, డొక్క తాడు వంటివి మాత్రమే వినియోగిస్తున్నారు. ఏలూరు జై ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అగ్రహారంలోని రామకోటిలో, స్థానిక తంగళ్ళమూడి 49వ డివిజన్ ఏటిగట్టు రహదారిలో గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ పేరున, హేలాపూరి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్‌బజార్ కుండి సెంటర్‌లో, చాటపర్రు రహదారిలో గోసాయి శిద్ధలింగదేవర మఠం, తూర్పువీధితో పాటు పలుచోట్ల మట్టి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆచంట మండలం ఆచంట వేమవరంలో స్నేహ యూత్, ఫ్రెండ్స్ సర్కిల్ యువకులు, కొయ్యలగూడెం మండలం బయన్నగూడెంలో, బుట్టాయిగూడెం, నరసాపురం, పెదపాడు, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం తదితర ప్రాంతాల్లోనూ మట్టి విగ్రహాల ప్రతిష్ఠకు సన్నద్ధమవుతున్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

పల్లె, పట్టణాల్లో మట్టి విగ్రహాల తయారీలో నిమగ్నం

జిల్లా అంతటా ముందస్తు పండుగ కళ

స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం..

మట్టి వినాయకుని ప్రతిమలనే పూజించాలనే మంచి సంకల్పానికి స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములవుతున్నాయి. జిల్లా అంతటా స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయకుని ప్రతిమలనే ఏర్పాటు చేసి పూజించాలంటూ విస్తృత ప్రచారం జరుపుతున్నారు. కొన్ని సంస్థలు మరో అడుగు ముందుకేసి మట్టి ప్రతిమలను పంచిపెడుతున్నారు. ఈ ఏడాది అదే స్ఫూర్తితో కార్యక్రమాలు జరిపేందుకు సన్నద్ధమవుతున్నారు. ప్రధానంగా పాలకొల్లు, ఏలూరు, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం పట్టణాలతోపాటు మండల కేంద్రాల్లోనూ పలు సంస్థలు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నాయి.

హాయ్! బుజ్జీ!!

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
చిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపల్లి కొమురయ్య, తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, మహబూబ్‌నగర్

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

> నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి
>
> - అబ్దుల్ కలాం

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

ఊతకెళ్తున్నారా.. అయితే ఒక్కమాట!

ఈతకు వెళ్లేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. లేకపోతే ప్రమాదాలు జరగొచ్చు. అందుకే ఈత సమయంలో ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వివరంగా చదవండి...



బాలభారతం ఆగస్టు సంచికలో
bb@ramojifoundation.org
Cell: 80085 51844

ఐదు తేడాలు కనుక్కోండి





పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐ కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- బి. రాజేశ్వర్, పొన్కల్



జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.

- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

నడిసంద్రంలో నావ..
దారీతెన్ను లేని తోవ

భూసేకరణ వివరాలివీ..

ఇప్పటి వరకూ సేకరించిన భూమి	:	28,000 ఎకరాలు
అందులో గిరిజన రైతులకు భూమికి భూమిగా సేకరించింది	:	6500 ఎకరాలు
మునిగిపోయే మండలాలు	:	కుక్కునూరు, వేలేరుపాడు
ముంపునకు గురయ్యే గ్రామాలు	:	128
నిర్వాసితులయ్యే కుటుంబాలు	:	29,545
వీరికి పునరావాసం కల్పించే కాలనీలు	:	30

✷ భూసేకరణ పూర్తవ్వకుండానే భూసేకరణాధికారి బదిలీ ✷ మరికొన్నాళ్లు కొనసాగించాలని నిర్వాసితుల వినతి

కుక్కునూరు, న్యూస్‌టుడే

పోలవరం భూసేకరణకు సంబంధించి సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. నిర్వాసితులైన బాధితులు ఎందరో ఉన్నారు. ఈ సమస్యలు అన్నింటిపై భూసేకరణ అధికారి ఎన్.షణ్మోహన్‌కు అవగాహన ఉంది. వాస్తవ నిర్వాసితులకు న్యాయం చేస్తారనే నమ్మకం రైతుల్లో ఉంది. ఈ తరుణంలో సీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా ఆయన ఆకస్మికంగా బదిలీ అయ్యారు. దాంతో ఇబ్బందులున్న నిర్వాసితులు, వివిధ కారణాలతో పరిహారం చేతికి రాని బాధితులు ఆందోళన చెందుతున్నారు. భూముల సేకరణ ప్రక్రియ అంతా తెలిసిన వ్యక్తి ఆయన. ఎక్కడ ఏ పొరపాటు ఉంది, ఎవరికి పరిహారం అందాల్సి ఉందో తెలుసు. ఆ భరోసాతోనే పరిహారం ఆలస్యం అవుతున్నా, ఆందోళన చెందకుండా నిర్భయంగా రైతులు ఉన్నారు. ఆయన బదిలీతో తమను నడిసంద్రంలో వదిలి నావికుడు వెళ్లినట్లుగా ఉందనే అభిప్రాయాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

కేవలం సంవత్సరంలోనే..

కేవలం సంవత్సర కాలంలోనే ఆయన భూసేకరణ ప్రక్రియను ఒక కొలిక్కి తీసుకొచ్చారు. ఆయన ముందు ఈ విషయం ప్రస్తావిస్తే.. ఈ ఘనత నాది కాదు, కలెక్టర్, ముఖ్యమంత్రి చంద్రబాబుది అంటుంటారు. వారి సహాయ సహకారాలతోనే ఈ యజ్ఞం తుదిదశకు చేర్చగలిగానంటారు. గత ఏడాది జులైలో భూసేకరణ ప్రక్రియ ఆరంభమైంది. కేవలం సంవత్సర కాలంలో ఆయన 28వేల ఎకరాల భూమిని సేకరించగలిగారు. ఇందులో కుటుంబ తగాదాలు, కోర్టు వ్యవహారాలు, 1/70 పరిధిలో జరిగిన క్రయవిక్రయాల తగాదాలు ఇలా అనేక సమస్యలతో కూడిన భూములను చాకచక్యంగా పరిష్కరించారు. ఇక చివరి దశలో ఉంది.

మూడు రోజులు.. వేల కేసులు

కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 28 వేల ఎకరాల భూసేకరణలో వందల సంఖ్యలో కేసులు న్యాయస్థానం గడప తొక్కాయి. దానికి తోడు కుటుంబ తగాదాలతో వేల సంఖ్యలో అభ్యంతరాలు వచ్చాయి. న్యాయస్థానం అన్ని కేసులు పరిష్కరించలేక వాటిని డిస్పోజల్ చేసింది. భూమి హక్కుపత్రాలు ఆధారంగా న్యాయ నిర్ణయం తీసుకోమంటూ ఆ అధికారం భూసేకరణాధికారికి అప్పగించింది. వేల కేసులు పరిష్కరించాలంటే నెలల సమయం పడుతుంది. కానీ కేవలం మూడు రోజుల్లో ఆ ప్రక్రియను పూర్తిచేశారు. జూన్ 24 ఉదయం 12 గంటల నుంచి తెల్లవారుజాము 2 గంటల వరకూ ఒక సారి, జులై 9, 27 తేదీల్లో అదే విధంగా మరో రెండుమార్లు వివాదాస్పద కేసుల కోసం సమయం కేటాయించి వాటిని పరిష్కరించారు. కొందరు తమకు న్యాయం జరగలేదంటూ మళ్లీ న్యాయస్థానం మెట్టెక్కారు. అలాంటి వారు కేవలం 5-6 శాతం మంది మాత్రమే. మిగిలిన 94 శాతం కూడా కేసులు పరిష్కారం అయి పరిహారం రైతుల ఖాతాల్లో జమ అయింది. అదే న్యాయస్థానాల్లో కేసులు పరిష్కారం కావాలంటే సంవత్సరాలు పట్టేది. ఇప్పటికీ రైతులు పరిహారం కళ్లజూసేవారు కాదు.

❖ వేలేరుపాడు ఆంధ్రాబ్యాంకులో ఐఎఫ్ఎస్సీ కోడ్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగా పోలవరం నిర్వాసితులకు రావాల్సిన రూ.60 కోట్లు పెండింగ్‌లో పడ్డాయి.



భూసేకరణాధికారి షణ్మోహన్ బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడి కోడ్ సరిచేయించారు. ఇక డబ్బు జమ కావాల్సి ఉంది. బ్యాంకు అధికారులు అదిగో... ఇదిగో అంటున్న సమయంలో భూసేకరణాధికారి ఆకస్మికంగా బదిలీ అవడంతో పరిహారం డబ్బు రావాల్సిన నిర్వాసితుల్లో ఒకటే ఆందోళన. కనీసం డబ్బులు చేతికి వచ్చే వరకైనా ఉంటే బాగుంటుందని కోరుకుంటున్నారు.



❖ బ్యాంకు ఖాతాల్లో దొర్లిన తప్పులు, కొన్ని బ్యాంకులు సర్వర్లు సరిగా పనిచేయక నిర్వాసితులకు పరిహారం జమ కాలేదు. అటువంటి బాధితులు వందల సంఖ్యలో ఉన్నారు. వారి ఖాతాలు ఇప్పటికి అనేకసార్లు సరిచేసినా, ఇంకా జమకాని వారు ఉండిపోయారు. ఇటువంటి రైతుల జాబితా సరిచేసి మరోసారి పేఅండ్అకౌంట్స్ కార్యాలయానికి పంపించారు. వారికి పరిహారం రావాల్సి ఉంది.

❖ ఈ చిత్రంలో కనిపిస్తున్న ఈ భూమి దాచారంలోని సర్వే నంబరు 28. ఈ భూమి మొత్తం 4.01 కుంటలు. ఇందులో 2 ఎకరాలలో ఇళ్లు ఉండగా, మిగతా రెండెకరాలు సాగులో ఉంది. కానీ సర్వేయర్లు 4 ఎకరాల్లో ఇళ్లు ఉన్నట్లు చూపారు. దీంతో సాగులో ఉన్న భూమికి కూడా పరిహారం రాలేదు. దీనిపై బాధిత రైతు భూసేకరణాధికారికి అర్జీ పెట్టుకున్నారు. పరిశీలించి పరిహారం ఇస్తామన్నారు. ఆయన ఉంటే న్యాయం జరిగేది. కొత్తగా వచ్చే అధికారికి మళ్లీ విషయం మొత్తం వివరించాల్సి వస్తుందంటూ బాధిత రైతులు వాపోతున్నారు.



❖ ఉదయ్. ఈ రైతుది కొండపల్లి. న్యాయస్థానంలో ఉన్న కేసును ఇటీవలే ఆయన స్టే తొలగించుకుని వచ్చారు. దానిపై అవార్డు పాసు చేసి పరిహారం అందించాలి. భూసేకరణాధికారి బదిలీతో ఆయన పని ఇప్పట్లో అయ్యేలా లేదు. ఇలాంటి కోర్టు కేసులు కూడా చాలా ఉన్నాయి.

మూడు రోజులు ఇక్కడ

భూసేకరణ తుది దశకు చేరుకున్నా ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా షణ్మోహన్‌ను నియమించినా భూసేకరణను నూరుశాతం పూర్తిచేయించాలనే ఉద్దేశంతో ఇక్కడ మూడు రోజులు పనిచేసేలా పని విభజన చేసింది. అమరావతిలో పనిభారం పెరగటంతో ఆయనకు ఇక్కడికి వచ్చే వెసులుబాటు కలగటం లేదు. దీంతో గత రెండు వారాలుగా ఆయన ఇక్కడ మూడురోజులు కూడా గడపలేకపోతున్నారు. గత వారంలో ఒక్క శనివారం మాత్రమే మధ్యాహ్నం నుంచి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ఈ వారం ఆ వెసులుబాటు కూడా ఉన్నట్లు లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయన మూడు రోజుల పనిదినాలను మరికొన్ని రోజులు పాటు పొడిగించాలని నిర్వాసితులు ప్రభుత్వానికి వినతులు అందిస్తున్నారు. పోలవరం శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు ఇదే విషయాన్ని కలెక్టర్‌కు తెలియజేశారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకూ ఆయనను కొనసాగించాలనే విజ్ఞప్తికి కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. దీనిపై ప్రభుత్వంతో మాట్లాడినట్లు సమాచారం.

నేర నియంత్రణకు సమష్టిగా కృషి చేయండి: ఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నేర నియంత్రణకు అందరూ సమష్టిగా కృషి చేయాలని ఎస్పీ ఎం.రవి ప్రకాష్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రం ఏలూరులోని ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ముందుకు వెళ్లాలన్నారు. నేరస్థుల కదలికలను ముందుగానే పసిగట్టాలని.. నేరం జరిగిన వెంటనే నిందితులను పట్టుకోగలగాలన్నారు. క్రైం, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ విధానాలను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. దీనిద్వారా నేర సమాచారాన్ని ఎప్పటికప్పుడు పొందుపరిచి పోలీసు ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాలన్నారు. నూతనంగా పోలీసుశాఖలో ప్రవేశపెట్టిన లాక్డ్‌హౌస్ మోనటరింగ్ సిస్టమ్ గురించి ప్రజలకు వివరించాలన్నారు. అపార్ట్‌మెంట్లు, గృహ సముదాయాల వద్ద అవగాహన సదస్సులు ఏర్పాటుచేయాలని సూచించారు. ప్రతీ పోలీసుస్టేషన్ పరిధిలోని ముఖ్యకూడళ్ల వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంట్రోలు రూము ద్వారా పోలీసు అధికారులు పర్యవేక్షించాలని కేసుల దర్యాప్తునకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రధానంగా దృష్టి పెట్టాలని.. జాతీయ రహదారి వెంబడి పోలీసు పెట్రోలింగ్ సిబ్బంది నిరంతరం తమకు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించాలన్నారు. న్యాయం కోసం పోలీసుస్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలన్నారు. ప్రతీరోజూ పోలీసుస్టేషన్ల పరిధిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి ప్రజలకు దగ్గర కావాలని సూచించారు. జిల్లాలో పేకాట, కోడి పందేలు, క్రికెట్ బెట్టింగ్‌లపై ఉక్కుపాదం మోపామని.. ఎక్కడైనా ఈ తరహా కార్యకలాపాలు జరిగితే వెంటనే నిరోధించాలన్నారు. నిర్వాహకులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు. వివిధ పోలీసుస్టేషన్లకు సంబంధించిన కేసుల దస్త్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వి.రత్న, ట్రాఫిక్ డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు, ఎస్‌బీడీఎస్పీ భాస్కరరావు, ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, నరసాపురం డీఎస్పీలు గోగు వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరావు, ఎస్సీఎస్టీ సెల్ 1 డీఎస్పీ విజయశేఖర్, పలువురు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



ప్రతిభ సాధించిన పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్పీ రవిప్రకాష్

ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

విధి నిర్వహణలో సమర్థంగా వ్యవహరించి కేసుల ఛేదనలో సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని.. మిగిలిన వారికి ఇది స్ఫూర్తిగా నిలుస్తుందని ఎస్పీ ఎం.రవిప్రకాష్ అన్నారు. జిల్లాలో ఇటీవల ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వీరికి నగదు పురస్కారంతోపాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఏలూరు వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ రఫీ, త్రీటౌన్ కానిస్టేబుల్ బాజీలు పాత నేరస్థులను పట్టుకుని పది కాసుల బంగారం రికవరీ చేశారు. వీరికి పురస్కారం అందజేశారు. పెరవలి, ఉండ్రాజవరం కానిస్టేబుళ్లు ఎస్.కృష్ణమూర్తి, ఆర్.శ్రీనివాసు, భీమవరం టూటౌన్ కానిస్టేబుల్ ఎస్‌కె.జిలానీ, భీమవరం రూరల్ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న ప్రకాష్‌బాబు, సత్యనారాయణ, జంగారెడ్డిగూడెం సీఐ శ్రీనివాసయాదవ్, సిబ్బంది రాజేంద్రప్రసాద్, ఏలూరు వన్‌టౌన్ ఎస్సై కె.రామరావు, ఆకివీడు హెడ్ కానిస్టేబుల్ జయరాజులు ఎస్పీ నుంచి ప్రశంసాపత్రాలను, నగదు పురస్కారాలను అందుకున్నారు.



జిల్లాలో 5.5 మి.మీ. సగటు వర్షపాతం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో గడిచిన 24 గంటల్లో 5.5 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైందని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధికంగా పెదవేగి మండలంలో 43.4 మి.మీ నమోదవ్వగా బుట్టాయిగూడెం-32.6, తాళ్లపూడి-13.6, గోపాలపురం-8.6, కొయ్యలగూడెం-5, జంగారెడ్డిగూడెం-1.2, టి.నరసాపురం-5.4, లింగపాలెం-11.4, కె.కోట-6.8, ద్వారకా తిరుమల-18.2, నల్లజర్ల-1.6, తాడేపల్లిగూడెం-1.2, భీమడోలు-10.2, ఏలూరు-38, దెందులూరు-6.2, గణపవరం-0.2, తణుకు-2.8, ఉండ్రాజవరం-3.4, ఉండి-1, ఆకివీడు-2.8, భీమవరం-5.4, వీరవాసరం-5.2, ఆచంట-6.8, పోడూరు-7.6, కుక్కునూరు-6, వేలేరుపాడు మండలంలో 19.6 మి.మీగా నమోదైంది.

పూళ్లలో వీధికుక్క స్వైర విహారం : పది మందికి గాయాలు

పూళ్ల(భీమడోలు), న్యూస్‌టుడే : పూళ్ల గ్రామంలో వీధి కుక్క గురువారం స్వైర విహారం చేసి...పది మంది దాడి చేసి తీవ్రంగా గాయపరచింది. ఈ సంఘటనతో గ్రామాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. గ్రామంలోని పడమర హరిజనవాడలో ఈ సంఘటన చోటు చేసుకోగా పలువురు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. ఈ దాడిలో గ్రామానికి చెందిన డి.చరణ్ అనే విద్యార్థికి కంటి వద్ద తీవ్ర గాయాలయ్యాయి. బి.బంగారమ్మ, బి.దినేష్, ఎం.ఇ.రాంబాబు, బి.గంగయ్య, సిహెచ్.వాణిశంకర్, ఆర్.మురళీకృష్ణ, ఎం.ప్రియాంక, జి.రమణ, మరొకరు గాయపడ్డారు. నాలుగు మేకలపై కూడా కుక్క దాడి చేసింది. బాధితులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నారు. దీనిపై అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు, స్థానికులు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు.



కుక్క దాడిలో గాయపడిన బాధితులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
- ★ ఆయుష్ (ఉ. 6:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, **సాయంత్రం:** 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO: ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, మధ్యాహ్నం: 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, సాయంత్రం: 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, రాత్రి: 09-00 కుంగ్ ఫూ పాండా 2.

పచ్చిరొట్ట సాగుతో పచ్చని పంటలు

రైతులు తాము సాగు చేస్తున్న పైర్లలో విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగంతో భూములు సారం కోల్పోతున్నాయి. పంట దిగుబడులు తగ్గి రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. ఈ తరుణంలో భూసారం పెంచాలంటే రైతులు సేంద్రియ ఎరువుల సాగుపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టింది. రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు, వానపాముల ఎరువు తయారీ యూనిట్లు తదితరాలు రైతులకు అందుబాటులో ఉంచింది.



కట్టె జనుము పైరు

★ తక్కువ ఖర్చుతో పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకుని పచ్చని పైర్లు పెంచవచ్చు. ఖరీఫ్ సాగుకు ముందుగా పచ్చిరొట్ట పైర్ల సాగు చేపట్టి, ఆ తరువాత ముఖ్య పంటలు సాగు చేస్తే.. నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవడంతో పాటు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి రైతుకు పెట్టుబడి ఖర్చులు ఆదా అవుతాయి. భూసారం పెరిగి తద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండి, ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ పచ్చిరొట్ట సాగుపై రైతుల్లో అవగాహన కల్పించే చర్యలు చేపట్టింది. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ 12 కిలోలు, కట్టె జనుము 16 కిలోలు ఒక ఎకరాకు వేయాలని వ్యవసాయాధికార్లు సూచిస్తున్నారు. అందులో భాగంగా వ్యవసాయశాఖ పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై రైతులకు అందించింది.

★ వెదజల్లే విధానంలో పచ్చిరొట్ట పైర్లు సాగు చేపట్టేందుకు అవకాశం లేదు. కేవలం దమ్ము చేసి నాట్లు వేసే పొలంలో మాత్రమే పచ్చిరొట్ట సాగు చేపట్టాలి. తొలకరి వర్షాల ప్రారంభంలో పొలాన్ని దున్ని పచ్చిరొట్ట విత్తనాలు చల్లాలి. ఊడ్పులకు ముందుగా ఏపుగా పెరిగిన పచ్చిరొట్ట మొక్కలను దమ్ముచేసి, వారం పాటు బాగా కుళ్లనిచ్చి ఆ తరువాత నాట్లు వేసుకుంటే పైర్లు ఆరోగ్యవంతంగా పెరుగుతాయి. పచ్చిరొట్ట సాగుచేసిన పొలాల్లో చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పైర్లు ఆరోగ్యవంతగా పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ సూచిస్తోంది.

'75 శాతం రాయితీపై జీలుగ, కట్టెజనుము విత్తనాలను రైతులకు అందించాం. చాలా మంది రైతులు ఆసక్తి కనబరిచి పచ్చిరొట్ట సాగు చేపట్టారు. పచ్చిరొట్ట పైర్లను పూత దశలో కలియదున్నితే భూసారం పెరుగుతుంది. పైర్లకు అవసరమైన సూక్ష్మపోషకాల లభ్యత పెరిగి, నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవచ్చు. సాధారణం కంటే పచ్చిరొట్ట సాగుచేసిన పైర్లలో పంట దిగుబడులు అధికంగా ఉంటాయ'ని వ్యవసాయాధికారి వి.శ్రీనివాసరావు చెప్పారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

చెరకులో లద్దె పురుగుల నివారణ

చెరకు సాగులో లద్దె పురుగు వల్ల పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ పురుగు నివారణకు ముందుగానే చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని పశ్చిమగోదావరి జిల్లా టి.నరసాపురం మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు తెలిపారు.



లద్దె పురుగులు ఆశించడంతో ఎండుతున్న చెరకు పంట

చెరకు సాగులో తేమ వల్ల లద్దెపురుగు ఆశిస్తుంది. తేమ తక్కువైన సమయంలో మొక్క మొదలుకు వెళ్లి అక్కడ చెరకు వేర్లను తిని బతుకుతుంది. అక్కడే గుడ్లు పెట్టి సంతతిని పెంచటం వల్ల మొత్తం చెరకు పొలం ఎండిపోతుంది. ఈ పురుగు నివారణకు.. ముందుగా దుక్కిలో ఫోరేట్ గుళికలు 8 కిలోలు వేసి నీరు పెట్టాలి లేదా నాటిన నెలరోజుల్లోపు సాళ్ల మధ్య గుళికలు వేసి నీరు పెట్టడం వల్ల లద్దె పురుగు ఆశించదు. పైరు పెరిగాక లద్దె పురుగు బెడద ఉంటే చేలో బాగా నీరు నిల్వ ఉండేలా చేసి అందులో ఎకరాకు మూడు లీటర్ల ఇంజిన్‌లో వాడిన ఆయిల్(మడ్డి ఆయిల్)ను ఎకరాకు మూడు లీటర్లు చల్లటం వల్ల పురుగు చనిపోతుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం (ప.గో.జిల్లా)

అన్ని సేవలకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్'

- విద్యుత్తు శాఖలో కొత్త విప్లవం.. జిల్లాలో విజయవంతం
- కార్యాలయాలకు వెళ్లకుండానే మీసేవ ద్వారా సేవలు
- అన్ని అనుమతులకు ఒకటే మార్గం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖలో ఏదైనా పనిచేయించుకోవాలంటే ఒకప్పుడు కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. ఏఈ నుంచి ఎస్ఈ, కార్పొరేట్ కార్యాలయం వరకు అందరి సంతకాలు, అనుమతులు రావడానికి వారాల సమయం పట్టేది. ఇక పరిశ్రమల అనుమతులైతే చెప్పనక్కరలేదు. నెలలు ఎదురుచూడాల్సిందే. ఇక ప్రతీస్థాయిలోనూ ఎంతో కొంత సమర్పించుకోందే పనయ్యేదికాదు. ఇప్పుడా పరిస్థితి లేదు. మీసేవా కేంద్రానికి వెళ్లి తగిన దరఖాస్తు పూర్తిచేసి, తగిన సమయంలో సూచించిన మొత్తాన్ని చెల్లిస్తే చాలు తమకు కావాల్సిన విద్యుత్తు పని జరిగిపోతుంది. డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ, పదోన్నతిద్వారా ప్రవేశపెట్టిన డిప్ 340 బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా పరిశ్రమలు స్థాపించడంలో పారిశ్రామికవేత్తలకు సంబంధిత ప్రభుత్వ డిపార్టుమెంట్ల ద్వారా జరిగే అన్ని రకాల అనుమతులు, పనులు సరళీకృత విధానం ద్వారా సకాలంలో జరగడానికి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కొద్దినెలల క్రితం ప్రవేశపెట్టిన ఈ పథకం సత్ఫలితాలు ఇవ్వడంతో జిల్లాలో విద్యుత్తు వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, కాలయాపన లేకుండా కొత్త సర్వీసులు పొందేందుకు అన్ని తరగతుల సర్వీసులను ఈజ్ ఆఫ్ డూయింగ్ కిందకు మార్చారు. ఇక ఏ అధికారి వద్దకు వెళ్లకుండానే మీసేవా కేంద్రాల ద్వారా అన్నివర్గాల వారు అన్ని అనుమతులు పొందవచ్చు.

సరళ విధానమే..

జిల్లా విద్యుత్తుశాఖలో 13 లక్షల విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు అధికం. కొంతకాలంగా జిల్లాలో విద్యుత్తు వినియోగదారులకు ఏపనికైనా ఈఆర్వో కేంద్రాలు, జిల్లా కార్యాలయానికి వెళ్లేవారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ అమల్లోకి వచ్చాక 20 ఈఆర్వో కేంద్రాలను మూసేశారు. సాఫ్ట్‌వేర్ అంతా మీసేవా కేంద్రాలకు బదలాయించారు. ఇప్పుడిది ఎంతో విజయవంతమవడంతో దీనిని అన్ని సేవలకు విస్తరించారు.

★ మీసేవా కేంద్రంలో వినియోగదారుడు దరఖాస్తు చేసుకున్న సమయంలోనే కావాల్సిన లోడు, లైన్ వివరాలు, పని టర్న్‌కీ ద్వారా సొంతంగా చేసుకుంటారా? పని డిపార్టుమెంట్ ద్వారా చేయాలా అనే వివరాలు పొందుపరచాలి.

★ వివరాలు పొందుపరచిన తర్వాత కొత్త విద్యుత్తు సర్వీసులకు సంబంధించి అంచనాలతో ఎస్టిమేట్ కాపీ పొందవచ్చని తెలిపారు. ఎల్‌టీ, హెచ్‌టీ కేటగిరీ వరకు సంబంధించిన పనులు టర్న్‌కీ పద్ధతి ద్వారా సొంతంగా చేసుకునే వెసులుబాటు ఈవోడీబీలో కలదు.

★ డిపార్టుమెంటు ద్వారా పనులు చేయడానికి అంచనా వ్యయం చెల్లించాల్సి ఉంటుందని, టర్న్‌కీ ద్వారా పనిచేసుకుంటే సూపర్‌విజన్ ఛార్జీలు చెల్లించాలని తెలిపారు. దీనికి అదనంగా అభివృద్ధి ఛార్జీలు, ఇతర ఫిక్స్‌డ్ ఛార్జీలు, డిపార్టుమెంట్ నిబంధనల ప్రకారం చెల్లించాలి.

★ ఎస్టిమేట్ కాపీలో సూచించిన విధంగా వినియోగదారుడు అంచనా వ్యయం చెల్లించిన తర్వాత సంబంధిత విద్యుత్తు అధికారి వద్దకు ఆన్‌లైన్‌లో ఎస్టిమేట్ కాపీ వెళుతుందని, సంబంధిత విద్యుత్తు అధికారి ఎస్టిమేట్ కాపీ ప్రకారం క్షేత్ర పరిశీలన చేసి, ఎస్టిమేట్ కాపీ ప్రకారం సరిపోతే పనిమొదలు పెట్టడం జరుగుతుందన్నారు. లేనిపక్షంలో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రకారం అంచనాలు మార్చి వినియోగదారునికి తెలియజేయడం జరుగుతుందని, మారిన అంచనా ప్రకారం వినియోగదారుడు ఛార్జీలు కట్టడానికి అంగీకార పత్రం ఇచ్చిన వెంటనే పని మొదలు పెట్టడం జరుగుతుంది. .

★ ఈవోడీబీని ప్రతి దశలోనూ పరిశీలించడానికి ఈవోడీబీ సెల్ నోడల్ ఆఫీసరుగా అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీరు, కమర్షియల్, సర్కిల్ ఆఫీసువారిని నియమించారు.

ఎంతో ప్రయోజనకరం

ఈజ్ ఆఫ్ డూయింగ్ ప్రక్రియ వల్ల వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరంగా మారింది. పారదర్శకమైన సేవలు అందుతున్నాయి. అనుమతులు కూడా సత్వరం లభిస్తాయి. ఇప్పుడు అన్ని సేవలకు విస్తరించడం వల్ల మరింత మెరుగైన సేవలు అందుతాయి.

- సీహెచ్ సత్యనారాయణరెడ్డి, పర్యవేక్షక ఇంజినీరు, విద్యుత్తుశాఖ



సురేష్‌ను విచారిస్తున్న అనిశా అధికారులు

అనిశాకు చిక్కిన పంచాయతీ కార్యదర్శి

యలమంచిలి, న్యూస్‌టుడే: గుత్తేదారు నుంచి కమీషన్ రూపంలో లంచం తీసుకుంటుండగా యలమంచిలి మండలం కొంతేరు పంచాయతీ కార్యదర్శి కె.సురేష్ అనిశా అధికారులకు గురువారం దొరికిపోయారు. దీనికి సంబంధించి అనిశా డీఎస్పీ వి.గోపాలకృష్ణ తెలిపిన వివరాలిలు ఇలా ఉన్నాయి. కొంతేరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కె.సురేష్ ఇదే మండలంలోని నార్నిమెరక పంచాయతీకి కూడా కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నార్నిమెరకలో ఎంపీ నిధులు రూ.3 లక్షలతో ఇటీవల నిర్మించిన సీసీ రహదారికి బిల్లుల చెల్లింపు విషయంలో గుత్తేదారు ఆరిమిల్లి లక్ష్మణరావు నుంచి సురేష్ రూ.6 వేలు లంచం డిమాండ్‌చేశారనేది ఆరోపణ. లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదుమేరకు నిఘాపెట్టిన అనిశా అధికారులు గురువారం సురేష్‌ను చాకచక్యంగా కొంతేరులో పట్టుకున్నారు. అనంతరం సుదీర్ఘ విచారణ చేశారు. తహశీల్దార్ వి.స్వామినాయుడు ఇతర అధికారుల నుంచి వాంగ్మూలం నమోదుచేసుకున్న అనిశా అధికారులు సురేష్‌ను ఏసీబీ కోర్టుకు తరలిస్తామని చెప్పారు. అనిశా సీఐ విల్సన్, విద్యుత్తు శాఖ ఏడీఏ వేణుగోపాల్ తదితరులు దీనిలో పాల్గొన్నారు.

చల్లచింతలపూడిలో మృతదేహం వెలికితీత

చల్లచింతలపూడి, తిమ్మనగూడెం(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం చల్లచింతలపూడి, తిమ్మనగూడెం గ్రామాల మధ్య పోలవరం కుడికాలువ నుంచి ఓ వ్యక్తి మృతదేహాన్ని గురువారం వెలికితీశారు. ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి గ్రామనికి చెందిన చౌటపల్లి ధర్మరాజు(25) ఈ నెల 9వ తేదీన గొర్రెలు కాస్తూ ప్రమాదవశాత్తు పోలవరం కుడికాలువలో పడిపోయాడు. అతని కోసం బుధవారం అంతా గాలించారు. అయినా ఎక్కడా దొరకలేదు. గ్రామస్థులు గురువారం కాలువగట్లు వెంబడి వెతుకుతూ వచ్చారు. పెరుగ్గూడెం పరిధిలో కాలువలో కొట్టుకువస్తున్న మృతదేహాన్ని గుర్తించారు. చల్లచింతలపూడి, తిమ్మనగూడెం గ్రామాల మధ్య వంతెన వద్ద మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు.



మృతుడు ధర్మరాజు

పోలవరంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

పోలవరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా పోలవరం ప్రాజెక్టుకు రుణం మంజూరు చేసింది. రుణ ఒప్పంద సమయంలో 2018 జులైకు ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు దస్త్రంపై సంతకం చేశారని, ఆ సమయానికి పూర్తి చేయకుంటే అప్పటివరకూ ఇచ్చిన సొమ్ము అంతా అప్పుగా పరిగణిస్తామని నాబార్డు పేర్కొన్నట్లు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులను మాజీ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరరావుతో కలిసి ఉండవల్లి గురువారం పరిశీలించారు. ప్రాజెక్టు ఈఈ కుమార్ పనుల గురించి వివరించారు. అనంతరం వారంతా పోలవరం వద్ద లాంచీ ఎక్కి నది దాటి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనులు పరిశీలించి తిరిగి పట్టిసీమ చేరుకున్నారు. అక్కడ విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టును ఎప్పటికి పూర్తి చేస్తారు? అందుకోసం తీసుకున్న చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణం ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండు చేశారు. ప్రాజెక్టు నిర్మాణం 2018 నాటికి పూర్తి చేస్తామని ఇంజినీర్లు చెబుతున్నారని, ఇక్కడ పనులు తీరు చూస్తే మరో మూడు నుంచి నాలుగేళ్లు పడుతుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైతే నాబార్డు ఇచ్చిన రుణభారం అంతా రాష్ట్ర ప్రజలపై పడుతుందని చెప్పారు. దగ్గుబాటి మాట్లాడుతూ 42 మీటర్ల ఎత్తున కాఫర్‌డ్యామ్ నిర్మించి గ్రావిటీ ద్వారా కుడి, ఎడమ కాల్వలకు నీరు తరలిస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారు. అటువంటి సమయంలో రూ.1500 కోట్లు చొప్పున ఖర్చు చేసి పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలు నిర్మించడం ఎంతవరకు సమంజసమన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్వహణకు ఏడాదిలో వంద రోజులకు రూ.100 కోట్లు విద్యుత్తు బిల్లు అవుతుందని, నిర్వహణ నిమిత్తం మరో రూ.50 కోట్లు ఇటీవల మంజూరు చేసిందని చెప్పారు.



పనులు చూస్తున్న ఉండవల్లి అరుణ్‌కుమార్, దగ్గుబాటి వెంకటేశ్వరరావు

దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలి



ధర్నా శిబిరంలో మాట్లాడుతున్న ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు కోరారు. దళిత క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు గురువారం బ్లాక్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్లకార్డులను చేతబూని కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. పొలిమేర జయరావు మాట్లాడుతూ దేశంలో 20 మిలియన్లు, తెలుగు రాష్ట్రాల్లో 20 లక్షల దళిత క్రైస్తవులు ఉన్నారని తెలిపారు. వీరంతా భారతదేశాభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేస్తున్నప్పటికీ రాజ్యాంగం ప్రతిపాదించిన హక్కులు, రిజర్వేషన్లు పొందడంలో వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై 60ఏళ్లుగా నిరసనలు తెలియజేస్తూ ప్రజాప్రతినిధులకు వినతులు సమర్పించినా ప్రభుత్వాల నుంచి ఏ విధమైన స్పందన లేకుండా పోయిందన్నారు. దళిత క్రైస్తవులను కేవలం మతపరమైన కారణాలతో వివక్షకు గురిచేయడం రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాని విజ్ఞప్తి చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్ కె.భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మద్దతు తెలిపారు. సోషల్ సర్వీసు సెంటర్ సంచాలకుడు ఫాదర్ రాజు, ఆర్‌సీఎం పాఠశాలల డీజీఎం ఫాదర్ మోజెస్, శాంతిసాగర్, అబ్రహాం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు

పేదవానికి పెద్దన్నగా నిలుస్తా: జొన్నలగడ్డ

గజమాలతో సత్కరించిన మంత్రి జవహర్



సుబ్బరాయ చౌదరిని, గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

కొవ్వూరు గ్రామీణ(బాపూజీ నగర్), న్యూస్‌టుడే: నియోజక వర్గ ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతున్న తెదేపా సీనియర్ నాయకులు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.ఎస్. జవహర్ ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానిక బాపూజీనగర్‌లో జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి జన్మదిన వేడుకలు మున్సిపల్ ఛైర్ పర్సన్, ఆయన భార్య జొన్నలగడ్డ రాధారాణి, అభిమానుల, నాయకుల, కార్యకర్తల మధ్య గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కోసి చేసి పార్టీ శ్రేణులకు అందించారు. మంత్రి జవహర్ గజమాలతో సుబ్బరాయ చౌదరిని సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళికలను పట్టుదలతో నియోజకవర్గంలో అమలు చేస్తూ ప్రతి పేదవాడికి ఆసరాగా నిలుస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అంధుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు దుప్పట్లు, పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల నాయకులు కొఠారు వెంకట్రావు, నామన పరమేశ్వరరావు, మద్దుకూరి విష్ణు, ఇల్లూరి బాబ్జి, బోడపాటి కాశి, అల్లూరి రాంబాబు, ఎంపీపీ కాశాని అనంతలక్ష్మి, కేవీఎస్.కోట్నేష్, చాగల్లు మండల నాయకులు మద్దుకూరి రవి ప్రసాద్, ముళ్లపూడి భాస్కరరావు, ఈడుపుగంటి మురళి, పట్టణ నాయకులు పొట్రు శ్రీనివాస్, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు గారపాటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
   1) దయానంద సరస్వతి
   2) కేశవ చంద్రసేన్
   3) దేవేంద్రనాథ్ ఠాగూర్
   4) రాజా రామమోహన్‌రాయ్
2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
   1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
   3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్
3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
   1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
   3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ
4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
   1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
   3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్
5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
   1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకనాథ్ ఠాగూర్
   3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
6. 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
   1) రాజా రామమోహన్‌రాయ్
   2) కేశవ చంద్రసేన్
   3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
   4) రామచంద్ర విద్యావాగీష్
7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
   1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
   3) ఆత్మారాం పాండురంగ
   4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
   1) సతి రద్దు చట్టం
   2) బాల్య వివాహాల నిషేధ చట్టం
   3) నరబలి రద్దు చట్టం
   4) వితంతు పునర్వివాహ చట్టం
9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
   1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి
10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
   1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
   3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి
11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
   1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
   3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి
12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
   1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
   3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
   1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
   2) రాజా రామమోహన్‌రాయ్
   3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ
14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
   1) కేశవ చంద్రసేన్
   2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
   3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి
15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
   1) సావిత్రిబాయి పూలే
   2) పండిత రమాబాయి సరస్వతి
   3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ
16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
   1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
   3) కందుకూరి వీరేశలింగం
   4) గోపాల్ హరిదేశ్‌ముఖ్
17. కిందివారిలో భిన్నమైన వారిని గుర్తించండి.
   1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
   3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్
18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
   1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
   3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్
19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
   1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
   2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
   3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
   4) అన్నీ సరైనవే
20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
   1) కేదారినాథ్ 2) హరిద్వార్
   3) లాహోర్ 4) గంగోత్రి
21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
   1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
   3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద
22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
   1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
   3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే
23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
   1) హరిద్వార్ 2) లాహోర్
   3) పెషావర్ 4) అడయార్
24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
   1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
   3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్
25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
   1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
   3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్
26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
   1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
   3) 1, 2 4) ఎవరూ కాదు
27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
   1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
   3) న్యూయార్క్ 4) మిసిసిపి
28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
   1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
   2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
   3) ధర్మనిజామి 4) షరియతుల్లా
29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
   1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
   3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం
30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
   1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
   3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్
31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
   1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
   3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్
32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
   1) రాజా రామమోహన్‌రాయ్
   2) స్వామి దయానంద సరస్వతి
   3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు
33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
   1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
   3) నారాయణగురు
   4) పెరియార్ రామస్వామి నాయకర్
34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
   1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
   3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి
35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
   1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
   3) బొంబాయి 4) పుణె
36. 'తహరీక్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
   1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
   3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్
37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
   1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
   3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్
38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
   1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
   3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ
39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
   1) మన్నవ బుచ్చయ్య పంతులు
   2) కందుకూరి వీరేశలింగం
   3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య
40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
   1) 1910 2) 1920 3) 1924 4) 1930
41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
   1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్
42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
   1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
   3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు
43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
   1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
   3) నారాయణ గురు 4) అంబేద్కర్
44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
   1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
   3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ
45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
   1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
   3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్
46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
   1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
   3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి
47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
   1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
   3) రామానందుడు 4) నారాయణ గురు
48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
   1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
   3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్
49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
   1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
   3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు
50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
   1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
   3) రామస్వామి నాయకర్
   4) స్వామి దయానంద సరస్వతి
51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
   1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
   3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్
52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
   1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
   3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ
53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
   1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
   3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్
54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
   1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12
55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
   1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
   3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్
56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
   1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
   3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్
57. కింది అంశాలను జతపరచండి.
   i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
   ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
   iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
   iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
   1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
   3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b
58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
   1) రాజా రామమోహన్‌రాయ్
   2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
   4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

ప్రతిభ

Tiger State of India is...

Current Affairs

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petro-chemical complex in:
   a) Maharashtra b) Gujarat
   c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
   a) Gujarat b) Haryana
   c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
   a) Union Bank of India
   b) Central Bank of India
   c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
   a) Canada b) USA
   c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
   a) Mumbai b) Allahabad
   c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
   a) Silk Lyptonn b) Silk Fibroin
   c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
   a) Diphtheria b) Tuberculosis
   c) Diarrhoea d) Tetanus



8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?
   a) Gaitri Issar Kumar
   b) Ajit Vinayak Gupte
   c) Reenat Sandhu
   d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
   a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
   a) Sumedha Puri b) Anandita Razdan
   c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
   a) South Africa b) Chile
   c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
   a) $ 70 million b) $110 million
   c) $150 million d) $230 million



13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?
   a) Radha Menon b) Aprajita Sehgal
   c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
   a) Indian Space Research Organisation (ISRO)
   b) Japan Aerospace Exploration Agency (JAXA)
   c) National Aeronautics and Space Administration (NASA)
   d) Russian Federal Space Agency (RFSA)

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
   a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
   a) Japan b) USA
   c) Indonesia d) India



16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:
   a) Uganda
   b) Canada
   c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
   a) Rs.20,000 b) Rs.50,000
   c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
   a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
   a) Belarus b) Switzerland
   c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
   a) Kochi b) Palakkad
   c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
   a) GAGAN b) NavIC
   c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
   a) Japan b) Germany
   c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
   a) Former Chief Election Commissioner of India
   b) Former Chief Justice of India
   c) Former Indian cricket test team captain
   d) First Chief Information Commissioner of India

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
   a) Tamil Nadu b) West Bengal
   c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
   a) Mathura, Uttar Pradesh
   b) Chitradurga, Karnataka
   c) Tiruchirapalli, Tamil Nadu
   d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
   a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
   a) Kolkata Metro b) Hyderabad Metro
   c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
   a) Tapi b) Krishna
   c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
   a) Karnataka b) Assam
   c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
   a) Liquid oxygen (LOX)
   b) Refined kerosene (Isrosene)
   c) Solid lithium (SLM)
   d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
   a) Prarthana Thombare and Kotomi Takahata
   b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
   c) Prarthana Thombare and Yu-Yun Li
   d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
   a) Tamil Nadu b) West Bengal
   c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
   a) Israel and Egypt b) Israel and Syria
   c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
   a) Mysore Palace b) Taj Mahal Palace
   c) Nizam Palace
   d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
   a) USA b) South Africa
   c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
   a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
   a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
   a) FDI reforms
   b) Ease of doing business
   c) Scaling up physical infrastructure and competitive federalism
   d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
   a) India b) England
   c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
   a) Sai Praneeth b) Son Wan Ho
   c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

నైపుణ్యానికి పట్టాభిషేకం

- డిగ్రీ విద్యార్థులకు పాటవాలపై శిక్షణ
- ఉపాధి కల్పనే ధ్యేయంగా అమలు



252	47	20
ఉభయ గోదావరి జిల్లాల్లో డిగ్రీ కళాశాలలు	నైపుణ్యాభివృద్ధిసంస్థలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నవి	వేలు లబ్ధి పొందనున్న విద్యార్థులు

పాలకొల్లు సాంస్కృతిక, న్యూస్‌టుడే:

సాంకేతికత, వైద్య చదువులు రాజ్యమేలుతున్న నేటి రోజుల్లో డిగ్రీ చదువుతున్నామంటే డిగ్రీయా అని ముఖావంగా పలికేవారు.. ఆ స్థాయి నుంచి ప్రస్తుతం పట్టాభిషేకం చేయించుకునేంత ఉన్నత స్థాయికి డిగ్రీ కోర్సులు ఎదిగాయి. డిగ్రీ అంటే పూర్వం నుంచి కొనసాగుతున్న సబ్జెక్టులే కాక ఆసక్తి ఉంటే పర్యాటకరంగానికి సంబంధించిన అంశాలను ఎంచుకునేలా కొత్త విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి డిగ్రీ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇవ్వడానికి సిద్ధమైంది. ఇది యువత భావి జీవితానికి ఎంతగా ఉపకరించనుందో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

పేద మధ్య తరగతి వర్గాలు అధికంగా చదువుకునే డిగ్రీ కోర్సుల్లో విద్యార్థులు మంచిమార్కులు తెచ్చుకుంటున్నా తగిన నైపుణ్యాలు లేక వెనుకబడిపోతున్నారు. ఉద్యోగసాధనలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే వీరికి నైపుణ్యం వెన్నతో పెట్టిన విద్యలా ఉండాలని భావించిన వీరికి నైపుణ్యాభివృద్ధిలో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థలో డిగ్రీకళాశాలలను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే శిక్షణకు కావాల్సిన సామగ్రి అంతటినీ ఆయా కళాశాలలకు పంపిణీ చేస్తుంది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఇప్పటివరకు 47 కళాశాలలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాయి. ఈ ఏడాది నుంచే శిక్షణ ప్రారంభించనున్నాయి.

మన జిల్లాలో..

మన జిల్లాలో పాలకొల్లు ఛాంబర్స్ డిగ్రీ కళాశాల, ఏలూరు సి.ఆర్. రెడ్డి, సెయింట్ థెరిసా, నరసాపురం వై.ఎన్.కళాశాల, తణుకు ఎస్.కె.ఎస్.డి. కళాశాల, తాడేపల్లిగూడెం వాసవీ కళాశాల, భీమవరం డీఎన్నార్, విష్ణు, సి.ఎస్.ఎన్ కళాశాలలు, పెనుగొండ ఎస్.వి.కె.పి.కళాశాల, కొవ్వూరు డిగ్రీ కళాశాలలు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఎంపికయ్యాయి. ఇప్పటికే నరసాపురం, తణుకు, కొవ్వూరు, తాడేపల్లి గూడెం, ఏలూరు కళాశాలల్లో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.

విద్యార్థుల చెంతకే..

నైపుణ్యాలను పెంచడానికి అవసరమైన ప్రతీ కళాశాలకు 30 ల్యాప్‌ట్యాప్‌లు, మరో 30 ట్యాబ్‌లు, సౌర బ్యాటరీలు, రెండు ఎల్ఎఫ్‌డీ తెరలు, ప్రింటర్లు, స్కానర్లను ఉచితంగా కళాశాలకు అందిస్తున్నారు. దీనికిగాను కళాశాలలో రెండు గదులును కేటాయించాల్సి ఉంది. కళాశాల యాజమాన్యం బాధ్యత వహించేలా ఒప్పంద పత్రం సమర్పించాలి. తొలి విడతగా సొంత భవనాలు, మంచి ఫలితాలు సాధించిన కళాశాలలను ఎంపికచేశారు. ఒక శిక్షకుడిని కళాశాల నియమిస్తే మరొకరిని అవసరమైన సందర్భాల్లో సంస్థ పంపనుంది.


మనటీవీ ద్వారా భోదనఇలా

ఖాళీ రోజులకు చరమగీతం

డిగ్రీ మొదటి ఏడాది నుంచి చివరి సంవత్సరం విద్యార్థుల వరకు అందరికీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇవ్వడానికి రంగం సిద్ధం చేశారు. సాంకేతిక పరిజ్ఞానంలో ప్రభుత్వ కళాశాలల నుంచి వచ్చే గ్రామీణ విద్యార్థులు ప్రాథమిక అంశాలు కూడా తెలియకపోవడం వల్ల ప్రాంగణ ఎంపికల్లో చతికిలబడుతున్నారు. దీన్ని సమర్థంగా ఎదుర్కోవడానికి ప్రాథమిక అంశాల నుంచే శిక్షణ ప్రారంభించనున్నారు. డిగ్రీ మొదటి, రెండో సంవత్సర విద్యార్థులకు ఫౌండేషన్ కోర్సులు బోధించనున్నారు. ఇలా చేయడం వల్ల డిగ్రీ పూర్తయ్యేనాటికి సాంకేతిక పరిజ్ఞానంతోపాటు ఇతర అంశాల్లోనూ పట్టుసాధించడం వల్ల ప్రాంగణ నియామకాలకు అర్హత సాధించడానికి అవకాశం ఉంటుందనేది ప్రధాన ఉద్దేశం. వీటిలో పట్టు సాధిస్తే డిగ్రీ చదివి ఖాళీగా తిరిగే ఆకలి రాజ్యం రోజులకు చరమగీతం పాడినట్లే.



శిక్షణాంశాలివే..

డిగ్రీలో ఉన్న కోర్సులకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఆ సంస్థ అధికారులు ప్రణాళికను రూపొందించారు. దీని ప్రకారం బీకామ్ విద్యార్థులకు ట్యాలీ, బీఎస్‌ఈ విద్యార్థులకు జావా, వెబ్ టెక్నాలజీ, డాట్‌నెట్ కోర్సుల్లో అనుభజ్ఞులచే శిక్షణ ఇస్తారు. దీంతో పాటు రీజినింగ్ అర్థమెటిక్, కమ్యూనికేషన్, యాటిట్యూడ్ అంశాల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తారు.

ఉపాధికల్పనే ధ్యేయంగా..



డిగ్రీ విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తున్నా నైపుణ్యంలేక ఉద్యోగ సాధన అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. దీన్ని అధిగమించి ప్రతీ విద్యార్థి తన కలలను నిజం చేసుకునేలా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఆయా కళాశాలల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నాం. మొదటి విడతగా కొన్ని కళాశాలకు సంబంధిత సామగ్రిని ఇప్పటికే పంపించి అమర్చుతున్నాం. కొన్నిచోట్ల మన టీవీ ద్వారా తరగతులు ప్రారంభించాం. రెండో విడతగా మరో పది కళాశాలల్లో శిక్షణ ప్రారంభిస్తాం. దీనిలో ప్రవేశం పొంది శిక్షణ పొందితే బహుళజాతి సంస్థల్లోనూ, ఇతర సంస్థల్లోనూ ఉద్యోగం పొందడానికి మార్గం లభిస్తుంది.

- ఎ.కృష్ణారెడ్డి, ఉభయగోదావరి జిల్లాల నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్

బహుళ జాతి సంస్థల ఆసక్తి



డిగ్రీ విద్యార్థుల్లో నైపుణ్యాలకోసమే బహుళజాతి సంస్థలు ఎదురుచూస్తున్నాయి. మన దగ్గర కొంత వరకు ఉన్నా వారికి అవి సరిపోవడంలేదు. అందువల్ల నైపుణ్యం మెరుగుపరచడానికి భావవ్యక్తీకరణ, ఇర అంశాల్లో మెరుగ్గా రాణించేలా శిక్షణ ప్రారంభించాం. దీనివల్ల నైపుణ్యాల ఆధారంగా పనిచేసే విద్యార్థులు ఆయా సంస్థల్లో ఉద్యోగాలు సాధించడానికి అవకాశం మెరుగుపడనుంది. జవహర్ నాలెడ్జి సెంటర్ల ద్వారా కొన్ని కంపెనీలు ప్రభుత్వ కళాశాలల్లోనూ ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తుండగా తాజా శిక్షణలతో మరిన్ని సంస్థలు డిగ్రీ విద్యార్థులను తీసుకోవడానికి ప్రాంగణ ఎంపికలకు వచ్చేలా చూస్తున్నాం.

- డాక్టర్ బి.జగన్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్, నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం

సర్కారు బడుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

☛ **మంత్రి గంటా శ్రీనివాసరావు**

రామారావుపేట (తాడేపల్లిగూడెం నందిబొమ్మకూడలి), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రూ.4,200 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పట్టణం విచ్చేసిన ఆయన స్థానిక మంత్రి పైడికొండల మాణిక్యాలరావును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 45 వేల పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, క్రీడాప్రాంగణాలు తదితర వసతులను పూర్తిస్థాయిలో కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి నూరు శాతం పాఠశాలలను అన్నివిధాలుగా అభివృద్ధి చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నిస్తోందన్నారు. ఉన్నతమైన విద్యను బోధించేందుకు రాష్ట్రంలో అయిదు వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇందుకు 70 శాతం ప్రభుత్వ నిధులు కేటాయించగా 30 శాతం ఎన్ఆర్ఐ నిధులను వెచ్చించామన్నారు. డిజిటల్ తరగతుల వల్ల విద్యార్థులకు పాఠ్యాంశాల బాగా అవగతమవుతాయన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి, అమరావతి, ప్రాంతాల్లోని 1,500 ఎకరాల్లో కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిచేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యాపరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన పాఠశాలల దుస్థితిని వివరించారు. అనంతరం పట్టణంలో నిర్వహించే హాస్యనటుడు రేలంగి వెంకట్రామయ్య జయంతి వేడుకలకు మంత్రి శ్రీనివాస్‌ను ఆహ్వానించారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరక్టర్ యర్రా నవీన్, భాజపా జిల్లా కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వరరావు, కౌన్సిలర్ యెగ్గిన నాగబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్


మాట్లాడుతున్న పరశురామ్ పరివార్ జాతీయ అధ్యక్షుడు కిషోర్

హైందవ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: హైందవ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతీ హిందువుపై ఉందని పరశురామ్ పరివార్ జాతీయ అధ్యక్షుడు ఎ.వి.ఆర్.కె.కిషోర్ అన్నారు. పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో హిందువుల జాగృతిపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర మతాల నుంచి హిందూమతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. గోమాత, హిందు మతాలను కాపాడేందుకే పరశురామ్ పరివార్ ఏర్పడిందన్నారు. జిల్లాలో మొదటిసారిగా పాలకొల్లులో సమావేశం నిర్వహించామన్నారు. ఈ సంస్థ ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా పనిచేస్తుందని తెలిపారు. 2000 నుంచి మన సనాతన ధర్మంపై ఇతర మతాల దాడులు పెరిగాయన్నారు. పండుగ వచ్చినప్పుడే హిందువులు సంప్రదాయ వస్త్రధారణ చేస్తున్నారని, పాశ్చాత్య సంస్కృతి తగదన్నారు. గో ఆధారిత వ్యవసాయం చేసినప్పుడు మన పూర్వీకులు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారన్నారు. సంపద సృష్టించడంలో భాగంగా ఆధునిక వ్యవసాయం రోగులను తయారు చేసిందన్నారు. ప్రతీ హిందువు గోవులను పూజించడంతోపాటు పోషించాలన్నారు. గో అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మదిలో ఉద్భవించిన కార్నియా ముక్తిమార్గ్ ద్వారా కంటిచూపు లేనివారికి కంటిచూపు అందించి ఉచిత వైద్యాన్ని పరశురామ్ పరివార్ చేపడుతుందన్నారు. ఇందుకోసం రూ.350 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరశురామ్ పరివార్ జాతీయ ప్రధాన కార్యదర్శి విష్ణుభట్ల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు ఫణిశర్మ, గోసంరక్షణ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు ఉమాశంకర్, భాజపా జిల్లా నాయకుడు రావూరి సుధ, పట్టణ కార్యదర్శి జక్కంపూడి కుమార్, నాళం బాబి, కొరగింజల జనార్దన్, కోరాడ సూరిబాబు, వేరుకొండ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే సదరం ధ్రువపత్రాలు అందించండి

ఏలూరు ప్రభుత్వాసుపత్రి, న్యూస్‌టుడే: సదరం కార్యాలయానికి వచ్చే వికలాంగులకు సత్వరమే వారి పేర్లు నమోదు చేసి త్వరితగతిన ధ్రువీకరణపత్రం అందించేలా చర్యలు తీసుకోవాలని డీసీహెచ్ఎస్ శంకరరావు అన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి గురువారం సదరం నమోదుకు వచ్చిన వికలాంగులతో ఆయన మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి 40 మంది కుష్ఠుబాధితులు సదరం కార్యాలయానికి వచ్చారు. వారికి వెంటనే సదరంలో పేర్లు నమోదు చేయాలని శంకరరావు సిబ్బందిని ఆదేశించారు. కుష్ఠుబాధితులతో మాట్లాడి.. వారు ఎక్కడినుంచి వచ్చారో అడిగి తెలుసుకున్నారు.